# నివాస్ న్యూస్

## తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 290 ఎడిటర్ : బజ్జూర్ల శ్రీనివాస్, ప్రకాష్ జాదవ్, శుక్రవారం.07.02.2025 పేజీలు :6 వెల : రూ.4



## రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజక వకవర్గాల వారీగా ఆర్ సి ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078
97058 52875

నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి


## కుమ్మరి నాగేశ్వరరావు మరణం పట్ల విచారం వ్యక్తం చేసిన మంత్రి సీతక్క



**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 6**

చనిపోయిన నాగేశ్వరరావు కుటుంబానికి అండగా రాష్ట్ర ప్రభుత్వం ఉంటుంది ప్రైవేట్ హాస్పటల్ లో చికిత్స పొందుతున్న నాగేశ్వర్ రావు ను ఎందుకు ఎంజియం ఎందుకు తీసుకెళ్లాల్సి వచ్చింది ప్రభుత్వం తరుపున అన్ని సహాయ సహకారాలు అందిస్తామని చెప్పడం జరిగింది ప్రైవేట్ హాస్పటల్ యాజమాన్యం తో వారి కుటుంబం తో ఎప్పటికప్పుడు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ మాట్లాడటం జరుగుతుంది మెరుగైన వైద్యం కోసం అన్ని విధాలుగా మేము సిద్ధంగా ఉన్నాం మృతుడికి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి సంతాప తెలుపుతూ మృతుడి కుటుంబానికి అన్ని విధాలుగా ప్రభుత్వం ఆదుకుంటుంది..

## పార్టీ నిర్ణయాలను వ్యతిరేకిస్తే కఠిన చర్యలు సి ఎల్ పి



**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 6**

టీజీ పార్టీ విధానాలను సొంత పార్టీ నేతలే తప్పుపడుతుండటంపై కాంగ్రెస్ లెజిస్లేటివ్ పార్టీ (సి ఎల్ పి) మీటింగ్లో నేతలు చర్చలు జరిపారు. పార్టీ నిర్ణయాలను వ్యతిరేకించే వారిపై కఠినంగా వ్యవహరించాలని నిర్ణయించారు. సొంత పార్టీ నేతలే విమర్శలు చేస్తుంటే ప్రజల్లోకి చెడు సంకేతాలు వెళ్తాయని, ఏవైనా విభేదాలుంటే అంతర్గతంగా చర్చించుకోవాలని సీఎం రేవంత్ ఆదేశించినట్లు సమాచారం.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక గ్రామాలను ఏకగ్రీవం చేసే బాధ్యత ఎమ్మెల్యేలదే



**నివాస్ న్యూస్ ప్రతినిధి**

గ్రామాల్లో సీసీ రోడ్లు, ఆలయాలు, నిర్మాణ అనుమతులకు, నిధుల మంజూరు కోసం ఎమ్మెల్యేలు మంత్రులను కలవాలి – సీఎం రేవంత్ రెడ్డి

## నేడు ఏపీ కేబినెట్ సమావేశం




**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 6**

ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన గురువారం సచివాలయంలో మొదటి బ్లాక్లో ఉదయం 11 గంటలకు రాష్ట్ర మంత్రివర్గ సమావేశం జరుగనుంది. ఈ సమావేశంలో. రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక మండలి (ఎస్ఐపీబీ) ఆమోదిం చిన పలు యూనిట్లకు ఆమోదం తెలుపనున్నారు. వచ్చే ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన రాష్ట్ర బడ్జెట్ సమావేశాల నిర్వహణపై చర్చించనున్నారు. 22ఏ భూముల అంశం చర్చకు వచ్చేఅవకాశం. ఉన్నత విద్యమండలికి ప్రత్యేక కమిషనరేట్ ఏర్పాటుపై చర్చ.

## కార్లు ఉన్నవారికి కేంద్రం గుడ్ న్యూస్



**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 6**

కార్లు ఉన్న వారికి కేంద్రం శుభవార్త చెప్పింది. జాతీయ రహదారుల పై తరచూ ప్రయాణం చేసే మధ్య తరగతి, ప్రైవేటు కార్ల యజమానుల కోసం ఏడాదికి రూ.3000, 15 ఏళ్లకు రూ.30000తో కొత్త పాసులు తీసుకురాబోతున్నట్లు తెలుస్తోంది. ఈ మొత్తాన్ని ఒకేసారి చెల్లించాలి. వీటితో దేశంలోని ఏ హైవేపైనైనా ఎన్నిసార్లైనా తిరగొచ్చు. ప్రస్తుతం రూ.340 పాసుతో ఒక టోల్ ప్లాజాలోనే వెళ్లాలనే రూల్ ఉన్న సంగతితెలిసిందే.

## జొమాటో పేరు మారింది..




**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 6**

హైదరాబాద్ : ఆన్‌లైన్ ఫుడ్ డెలివరీ కంపెనీ జొమాటో పేరు మార్చుకుంది. ఇక నుంచి 'జొమాటో లిమిటెడ్'కు బదులు Eternal Limited పేరు కొనసాగుతుందని ప్రకటించింది. బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ ఈ నిర్ణయం తీసుకున్నారని, షేర్ హోల్డర్లు ఈ పేరును ఆమోదించాల్సి ఉందని పేర్కొంది.

## ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో నేడు సీఎం రేవంత్, దీపాదాస్ మున్షీ సమావేశం

**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 6**

భేటీకి రాజకీయ ప్రాధాన్యం ఉమ్మడి జిల్లాల ఎమ్మెల్యేలతో విడతల వారీగా సమావేశం డిప్యూటీ సీఎం భట్టి, పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ హాజరయ్యే అవకాశం ఆయా జిల్లాల మంత్రులు, ఇన్‌చార్జ్ మంత్రులు కూడా ఎమ్మెల్యేల జడ్చర్ల సమావేశంపై చర్చించే అవకాశం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్ దీపాదాస్ మున్షీ ఈ ఉదయం పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో ప్రత్యేకంగా సమావేశం కానున్నారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు కొందరు ఇటీవల రహస్యంగా సమావేశం నిర్వహించిన నేపథ్యంలో ఈ భేటీకి ప్రాధాన్యం సంతరించుకుంది. మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలో జరగనున్న ఈ సమావేశానికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్ తదితరులు కూడా హాజరయ్యే అవకాశం ఉంది. తొలుత ఎమ్మెల్యేలతో రేవంత్, దీపాదాస్ సమావేశమవుతారు. అనంతరం ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, ఖమ్మం, కరీంనగర్, వరంగల్, నల్గొండ, హైదరాబాద్, మెదక్, రంగారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాల ఎమ్మెల్యేలతో విడతల వారీగా సమావేశం అవుతారు.




సమావేశంలో ఆయా జిల్లాల మంత్రులు, ఇన్‌చార్జ్ మంత్రులు కూడా పాల్గొంటారు. దీనివల్ల వారి మధ్య సమన్వయం పెరుగుతుందని భావిస్తున్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు, ఎస్సీ వర్గీకరణ, కులగణన సర్వే, బడ్జెట్.. అంశాలపై ప్రధానంగా ఈ సమావేశంలో చర్చ జరిగే అవకాశం ఉందని తెలుస్తోంది. జడ్చర్లలో ఎమ్మెల్యేల సమావేశం విషయం కూడా సమావేశంలో చర్చకు వచ్చే అవకాశం ఉంది

## పని తీరుపై మంత్రులకు ర్యాంకులు?

### సీఎం చంద్రబాబు 6 ర్యాంకు రాగా రెండో సీఎం పవన్ కళ్యాణ్ కు 10వ ర్యాంకు

**అమరావతి నివాస్ న్యూస్ ఫిబ్రవరి 6**

ఏపీ లో పనితీరు ఆధారం గా ఏపీ మంత్రులకు ర్యాంకులు ప్రకటించారు. ఫైళ్ల క్రియరెన్స్ ను ప్రధాన ప్రాతిపదికగా తీసుకుని ర్యాంకుల జాబితా రూపొందించారు. ఇందులో ముఖ్యమంత్రి చంద్రబాబుకు 6వ స్థానం లభించింది. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ 10వ స్థానంలో ఉండగా. విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్, హెచ్ఆర్ డీ శాఖల మంత్రి నారా లోకేశ్ 8వ స్థానంలో ఉన్నారు. ఈ మినిస్టర్స్ ర్యాంకింగ్స్ లో రాష్ట్ర న్యాయ శాఖ, మైనారిటీ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూఖ్ తొలి స్థానంలో నిలిచారు. 2వ స్థానంలో కందుల దుర్గేశ్, 3వ స్థానంలో కొండపల్లి శ్రీనివాస్ ఉన్నారు. నాదెండ్ల మనోహర్ 4, డోలా బాలవీరాంజనేయస్వామి 5, సత్యకుమార్ 7, బీసీ జనార్దన్ రెడ్డి 9, సవిత 11, కొల్లు రవీంద్ర 12, గొట్టిపాటి రవికుమార్ 13, నారాయ ణ, 14 టీజీ భరత్ 15, ఆనం రామనారాయణ రెడ్డి 16, అచ్చెన్నాయుడు 17, స్థానం ఉండగా. మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, 18, గుమ్మిడి సంధ్యారాణి 19, వంగలపూడి




అనిత 20, అనగాని సత్యప్రసాద్ 21, నిమ్మల రామానాయుడు 22, కొలుసు పార్థసారథి 23, పయ్యావుల కేశవ్ 24 నిలిచారు. ఇక, ఈ జాబితా లో మంత్రి వాసంశెట్టి సుభాష్ చివరిస్థానంలో ఉన్నారు.

## రైతుల ఖాతాల్లోభరోసా డబ్బులు.

**హైదరాబాద్ నివాస్ న్యూస్**

ఫిబ్రవరి 6 ఎకరం వరకు భూమి ఉన్న 17.03 లక్షల మంది అకౌంట్లలో జమ ఇప్పటి వరకు 21.45 లక్షల మంది రైతులకు.. రూ.1,126.54 కోట్లు చెల్లింపు టాప్లో నల్గొండ.. రెండో ప్లేస్లో సిద్దిపేట, సూర్యాపేట జిల్లాలు హైదరాబాద్ ఎకరం వరకు భూమి ఉన్న రైతుల బ్యాంకు ఖాతాల్లో రాష్ట్ర ప్రభుత్వం రైతుభరోసా వేసింది. బుధవారం 17.03 లక్షల మంది రైతుల బ్యాంకు అకౌంట్లలో డబ్బులు జమ చేసింది. రైతుభరోసా ప్రారంభించిన నాటి నుంచి ఇప్పటి వరకు 32 జిల్లాల్లోని 21.45 లక్షల మంది రైతుల బ్యాంకు ఖాతాలలో రూ.1,126.54 కోట్ల నిధులు జమ చేసినట్టు వ్యవసాయ శాఖ వెల్లడించింది. అత్యధికంగా నల్గొండ జిల్లాలోని 1.55 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.88.48 కోట్ల నిధులు జమయ్యాయి. ఇప్పటివరకు రైతు భరోసా అందిన జిల్లాల్లో నల్గొండ టాప్ లో ఉండగా ఆ తర్వాత స్థానాల్లో సిద్దిపేట(1.20 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.63.76 కోట్ల నిధులు) సూర్యాపేట (96 వేల మంది రైతుల ఖాతాల్లో రూ.61.58కోట్ల నిధులు) జిల్లాలు ఉన్నాయి. అలాగే, సంగారెడ్డి, ఖమ్మం జిల్లాల్లో అత్యధికంగా రైతుల ఖాతాల్లో రైతు భరోసా నిధులు డైరెక్ట్ బెనిఫిషరీ ట్రాన్స్ఫర్ద్వారా జమయ్యాయి. అత్యల్పంగా మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలో మూడు కోట్ల 54 లక్షలు మాత్రమే రైతులకు అందాయి. ఆ తరువాత ములుగు, కుమ్రం భీం జిల్లాలు తక్కువ నిధులు జమ అయిన వాటిలో ఉన్నాయి. వానాకాలంలో రికార్డు స్థాయిలో వరి దిగుబడి ఈ వానాకాలం సీజన్లో రికార్డు స్థాయిలో వరి దిగుబడి వచ్చిందని




మంత్రి తుమ్మల వెల్లడించారు. వడ్లను రాష్ట్ర ప్రభుత్వం మద్దతు ధరకు కోనుగోలు చేస్తున్నదని తెలిపారు. గత యాసంగిలో రూ.10,547 కోట్లు చెల్లించి 48.06 లక్షల టన్నులు.. వానాకాలంలో రూ.12,178.97 కోట్లు ఖర్చు చేసి 52.51 లక్షల టన్నుల వడ్లు కొనుగోలు చేసిందని తెలిపారు. అంతేకాకుండా రూ.1,154 కోట్లు సన్న ధాన్యానికి రూ.500 చొప్పున బోనస్ ఇచ్చిందని పేర్కొన్నారు. ఈ యాసంగికి కూడా సన్నాలకు బోనస్ కొనసాగిస్తుందని ప్రకటించారు. పసుపు, మిరప పంటలకు మద్దతు ధర నిర్ణయించడానికి కేంద్ర ప్రభుత్వానికి విజప్తులు చేశామన్నారు. వ్యవసాయానికి 24 గంటల విద్యుత్ సరఫరా, విత్తనాలు, ఎరువుల సరఫరాలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వం పకడ్బందీ చర్యలు తీసుకుంటుందని వివరించారు. ఎరువుల కేటాయింపుల కోసం కేంద్ర ప్రభుత్వంతో నిరంతరం సంప్రదింపులు చేస్తున్నామన్నారు.

మా ప్రభుత్వ మొదటి ప్రాధాన్యం రైతులకే మంత్రి తుమ్మల

సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో ఒక ఎకరం వరకు సాగులో ఉన్న భూములు కలిగిన రైతుల బ్యాంకు అకౌంట్లలో బుధవారం రైతుభరోసా నిధులు జమ చేశామని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. తమ ప్రభుత్వానికి మొదటి ప్రాధాన్యం రైతేనని స్పష్టం చేశారు. రైతులకిచ్చిన మాట ప్రకారం రేవంత్ ప్రభుత్వం రైతుభరోసా నిధులను నిర్ణీత కాల వ్యవధిలో చెల్లించడానికి కృతనిశ్చయంతో ఉందన్నారు. అలాగే, ఇప్పటికే రైతుబంధుకు రూ.7,625 కోట్లు, రుణమాఫీకి రూ.20,616.89 కోట్లు, రైతు బీమాకు రూ.3 వేల కోట్ల నిధులు విడుదల చేశామని చెప్పారు.

రాష్ట్ర ప్రభుత్వం పంటలకు గిట్టుబాటు ధరల కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నదని తెలిపారు. గతంలో ఎన్నడూ లేని విధంగా రూ.14,893 కోట్లతో 20,11,954 టన్నుల పత్తిని మద్దతు ధరకు కొనుగోలు చేశామని తెలిపారు. పత్తిపంటను పూర్తిగా సేకరించడానికి కేంద్రాన్ని గడువు కోరినట్టు మంత్రి వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం రూ.406.24 కోట్లతో సోయాబీన్, పెసలు, కందులను మార్క్ ఫెడ్ ద్వారా రైతుల వద్ద నుంచి మద్దతు ధరకు కొనుగోలు చేసినట్టు వివరించారు.

# రానున్న రోజుల్లో రాజకీయాల్లో యువతే కీలకం..

కాంగ్రెస్ ప్రభుత్వ 420 హామీల మోసాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి..
ప్రజలు మళ్ళీ బిఆర్ఎస్ నే కోరుకుంటున్నారు..
- మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి..



నివాస్ న్యూస్ ప్రతినిధి

వరంగల్ జిల్లా.పరకాల నియోజకవర్గం. రాష్ట్ర ప్రజలు మళ్ళీ బిఆర్ఎస్ నే కోరుకుంటున్నారని,కాంగ్రెస్ ప్రభుత్వం మోసాలపై ప్రజలు గుర్రుగా ఉన్నారని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు.గురువారం హన్మకొండలోని వారి నివాసంలో సంగెం,గీసుగొండ, ఖిలా వరంగల్ మండలాలకు చెందిన బిఆర్ఎస్ యూత్ నాయకులతో సమావేశయ్యారు.

ఈ సందర్భంగా చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ..

- బిఆర్ఎస్ కు త్వరలోనే మంచిరోజులు రాబోతున్నాయ్.
- యువత రాజకీయాల్లో రావాలి.
- రానున్న రోజుల్లో యువతదే రాజకీయాల్లో కీలక పాత్ర.
- సోషల్ మీడియాలో బిఆర్ఎస్ పై చేస్తున్న తప్పుడు ప్రచారాలు తిప్పికొట్టాలి.
- 420 హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వ మోసాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి.
- హామీలపై ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే కేసులు పెట్టడం హేయమైన చర్య.
- కాంగ్రెస్ ప్రభుత్వ అక్రమకేసులకు బయపడేది లేదు.
- ప్రతి కార్యకర్తకు అండగా ఉండి కంటికిరెప్పల కాపాడుకుంట.
- ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వ మోసాలను,అక్రమాలను గమనిస్తున్నారు.
- రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారు.
- గ్రామంలో ప్రతి కార్యకర్త సమన్వయంతో పార్టీ బలోపేతానికి కృషిచేయాలి.
- రాష్ట్ర ప్రజలు మళ్ళీ బిఆర్ఎస్ ను కోరుకుంటున్నారు.

ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కుటుంబ కలహాలతో ఆత్మహత్య చేసుకుని ఏ.ఆర్ ఎస్ ఐ మృతి



ములుగు జిల్లా నివాస్ న్యూస్ ఫిబ్రవరి 6

ములుగు జిల్లా గోవిందరావుపేట మండలం పస్రా లో విషాద ఘటన చోటు చేసుకుంది, భద్రాది కొత్తగూడెం జిల్లా బయ్యారంలో ఏ ఆర్ ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న నర్సయ్య ఈరోజు ఉదయం ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. నరసయ్య భార్య సునీత ప్రభుత్వ ఉపాధ్యాయు లుగా విధులు నిర్వహిస్తుం ది, భార్యాభర్తల మధ్య నెలకొన్న గొడవల వల్లనే నర్సయ్య,ఆత్మహత్య చేసుకున్నాడని, మృతుని బంధువులు ఆరోపిస్తున్నారు. భార్య సునీత పై చర్యలు తీసుకోవాలని మృతుని బంధువులు డిమాండ్ చేస్తున్నారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు,

# ఎస్సీ వర్గీకరణ విషయంలో కాంగ్రెస్ బిజెపి ప్రభుత్వాలు మాలలపై తీవ్ర కుట్ర చేసినారు

ఎస్సీ వర్గీకరణలో మాల మాల ఉపకులాలకు తీవ్ర అన్యాయం జరిగింది .
మాల మహానాడు ఉమ్మడి జిల్లాల ఇంచార్జ్ దామల్ల సత్యనారాయణ, శ్రీను.

నివాస్ న్యూస్ ప్రతినిధి



ఖమ్మం టౌన్/ మాట్లాడుతూ మాల మాల ఉపకులాలకు ఐదు పర్సెంట్ కాదు ,ఐదు శాతం కాదు ,ఇంకా వారి జనాభాను బట్టి కొత్త సెన్సెస్ లెక్కల ప్రకారం వారికి రావలసిన వాటాను పెంచవలసిన అవసరం ఎంతైనా రాష్ట్ర ప్రభుత్వం పై ఉన్నదని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు ,వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన జనాభా లెక్కలు అవి నమ్మశక్యంగా లేవు రాష్ట్ర అసెంబ్లీలో కూడా వివరాలు ప్రవేశపెట్టలేదు కాబట్టి మాలలకి వాటిపై అపోహ ఉన్నది కాబట్టి దాన్ని మాలలు అంగీకరించడం లేదు ఇంకా అన్యాయం జరిగింది ఇది అబద్ధం అని వారు అన్నారు ఎందుకంటే డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగంలో కల్పించిన రిజర్వేషన్ వాటాలుగా పంచుకోటానికి కాదు కలిసి ఉండి అధికారం వైపు ప్రయాణించడానికి అని వారు తెలిపారు .ఎందుకంటే మాల మాదిగ ఉపకులాలు ఏకం చేసి ఈ రాష్ట్రాన్ని ఏలాలి ఆ విధంగా బాబాసాహెబ్ అంబేద్కర్ ఆలోచించారు కానీ మనం ఇచ్చిన రిజర్వేషన్ల ముక్కలు గా చేసి విడిపోవటానికి కాదు అని వారు అన్నారు.మాల మాల ఉపకులాలకి నాయ్యం చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు ఈరోజు వారు సమావేశంలో మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగంలో కల్పించిన రిజర్వేషన్ వాటాలుగా పంచుకోటానికి కాదు కలిసి ఉండి అధికారం వైపు ప్రయాణించడానికి కానీ వారు గుర్తుంచుకోవాలి ఎందుకంటే మాల మాదిగ ఉపకులాలు ఏకం చేసి ఈ రాష్ట్రాన్ని ఏలాలి ఆ విధంగా బాబాసాహెబ్ అంబేద్కర్ ఆలోచించారు కానీ మనం ఇచ్చిన రిజర్వేషన్లు ముక్కలు చేయటానికి కాదు , ఎదగాలని వివేక్ వెంకట్ స్వామి సూచించారు .కాబట్టి మాలలు అందరు కూడా సమన్వయంతో ఉండి రాజ్యాధికారాన్ని సాధించాలి రానున్న ఎలక్షన్ లో స్థానిక సంస్థలు కావచ్చు జడ్పిటిసి ఎంపిటిసి అన్ని ఎలక్షన్లో మాలలు పోటీ చేసేదానికి సిద్ధం కావాలని వారు పిలుపునిచ్చారు ఎస్సీ వర్గీకరణ విషయంలో కాంగ్రెస్ కాంగ్రెస్ బిజెపి ప్రభుత్వాలు దోబూచులాడుతున్నాయి కాబట్టి రానున్న ఎలక్షన్ లో కాంగ్రెస్ బిజెపి లకు మాలలు తగిన బుద్ధి చెప్పడానికి రెడీగా ఉన్నామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాం.ఈ కార్యక్రమంలో జాతీయ అధికార ప్రతినిధి గొట్టేముక్కల శ్రీనివాస్ దామల్ల సత్యం పాల్గొన్నారు.

# సుప్రీంకోర్టు ఆదేశానుసారం ఆర్టిఐ కమిషనర్ లను నియమించాలి

సమాచార హక్కు చట్టం సామాన్యుడి చేతిలో వజ్రాయుధం

తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా గోపీనాథ్ కట్టెకోల ఏకగ్రీవంగా ఎన్నిక





నివాస్ న్యూస్ ప్రతినిధి

సమాచార హక్కు చట్టం సాధన కమిటీ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా గోపీనాథ్ కట్టెకోల ను నియమిస్తున్నట్లు సమాచార హక్కు చట్టం సాధన కమిటి జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్.చంటి ముదిరాజ్ మరియు రాష్ట్ర అధ్యక్షురాలు సూర స్రవంతి నియామక పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు డాక్టర్.చంటి ముదిరాజ్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం 2005 ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో పకడ్బందీగా అమలు చేయాలని, ఆర్టిఐ బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. ప్రజలుకోరిన సమాచారాన్ని 30 రోజుల్లోపు ఇవ్వాలని, వ్యక్తిగత స్వేచ్ఛకు భంగం కలిగినప్పుడు, ప్రాణహాని ఉన్నప్పుడు కేవలం 48 గంటలలో సమాచారం అధికారులు ఇవ్వాలని అన్నారు.సమాచార హక్కు చట్టం ప్రజల చేతిలో బ్రహ్మాస్త్రం అని ప్రజలతోపాటు అధికారులు కూడా ఈ చట్టాన్ని సద్వినియోగం చేసుకొని గ్రామ పంచాయతి నుండి మొదలుకొని పార్లమెంటు వరకు అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో దరఖాస్తు చేసుకొని 30 రోజుల్లో సమాచారం తీసుకోవచ్చని అన్నారు. ఈ చట్టాన్ని ప్రజా ప్రయోజనాల నిమిత్తం సద్వినియోగం చేసుకోవాలని దుర్వినియోగం చేయకూడదని అవసరమైన సమాచారం మేరకే ప్రభుత్వ కార్యాలయాల్లో సమాచారం తీసుకోవాలని సూచించారు. రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎన్నికైన గోపీనాథ్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం 2005 ప్రకారం గ్రామ పంచాయతీలు మొదలుకొని పార్లమెంటు వరకు అన్ని ప్రభుత్వ కార్యాలయాలు ప్రతి పౌరుడు దరఖాస్తు చేసుకొని తనిఖీ చేయవచ్చన్నారు. ప్రభుత్వ కార్యాలయాలకు వెన్నెముక అయిన సమాచార హక్కు చట్టం 2005 కు సంబందించిన 4 (1) బి సంబంధించిన 17 అంశాల సమాచారం, రిజిస్టర్ 1, రిజిస్టర్ 2 న గల కాపీలను ఉచితంగా, స్వచ్ఛందంగా ప్రజలకు కోరినప్పుడు అధికారులు ఇవ్వాలని అన్నారు.మూడో వ్యక్తి సమాచారం విషయంలో ప్రజా ప్రయోజనాలకు ఉపయోగపడే సమాచారం అయితే సెక్షన్ 11 (1) ప్రకారంగా దరఖాస్తుదారునికి అధికారులు సమాచారం ఇవ్వాలన్నారు. సమాచారం ఇవ్వని అధికారులకు కనిష్టంగా 250 నుండి గరిష్టంగా 25 వేల వరకు జరిమానాలు సమాచార హక్కు చట్టం రాష్ట్ర కమిషనర్ విధిస్తారు అని అన్నారు.

సమాచార హక్కు చట్టం 2005 ప్రకారం సిబిఐ, సిఐడి, కోర్టు జడ్జిమెంట్, దేశ భద్రత సమాచారం, పోలీస్ స్టేషన్ భద్రత, ఆయుధాల సమాచారాన్ని మినహాయించబడిందన్నారు. ప్రతి ఒక్కరు ఈ చట్టాన్ని సద్వినియోగం చేసుకొని ప్రభుత్వ కార్యాలయాల్లో జరుగుతున్న అవినీతిని బయటకు తీయాలన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేశం గౌడ్,రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బత్తుల మహేష్ గౌడ్, రంగారెడ్డి జిల్లా సంయుక్త కార్యదర్శి దీపక్ కులకర్ణి,పందుల రాజు గౌడ్, కె.రామయ్య తదితరులు పాల్గొన్నారు.

# యాదవుల ఐక్యంగా ఉంటేనే సమస్యలు పరిష్కారం అవుతాయి

పాలేరు నియోజకవర్గ సమావేశంలో అఖిల భారత యాదవ మహాసభ నాయకులు






నివాస్ న్యూస్ ప్రతినిధి

యాదవులు ఐక్యంగా ఉండి హక్కులు సాధించుకోవాలని, సమస్యలను పరిష్కరించుకోవాలని, కావాలని తమ వ్యక్తిగత స్వార్థం కోసం యాదవులను వాడుకోవద్దని, మనమంతా ఐక్యంగా ఉంటేనే రాజకీయాలు మన దగ్గరకు వస్తాయని, అఖిల భారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లి బాబు యాదవ్, జిల్లా అధ్యక్షులు చిలకల వెంకట నరసయ్య, జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్, ముఖ్య అతిథులు అఖిల భారత యాదవ మహాసభ సూర్యపేట జిల్లా అధ్యక్షులు మర్యాద సైదులుయాదవ్.టీపీసీసీ మెంబర్లు నాగ సీతారాములు, యాదవ్ పుచ్చకాయల వీరభద్రం యాదవ్ డా: వాకదాని పుల్లారావు, . .లింగమంతుల పెద్దగట్టు జాతర అధ్యక్షులు పోలేపల్లి నరసయ్య పేర్కొన్నారు. అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో కూసుమంచిలో పాలేరు నియోజకవర్గస్థాయి సమావేశం జరిగింది. వందలాదిగా పాల్గొన్న ఈ కార్యక్రమంలో వక్తలు మాట్లాడుతూ వందేళ్ళ చరిత్ర కలిగిన అఖిల భారత యాదవ మహాసభ నీడన ఉత్తర భారత దేశంలో యాదవులు ముఖ్యమంత్రులుగా, కేంద్ర మంత్రులుగా, ఎంపీలుగా పనిచేశారని, ప్రస్తుతం దేశ రాజకీయాలను ప్రభావితం చేస్తున్నారని, యాదవ మహాసభ చేపట్టిన కార్యక్రమం ద్వారానే 1992 -93 లో కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో గొర్రెల సంఘాలు ఏర్పడ్డాయని, 2006లో మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే ఫెడరేషన్ ఏర్పాటయిందని, గత ప్రభుత్వం గొర్రెలకు డీడీలు కట్టించుకుని గొర్రెలు ఇవ్వకుండా మోసం చేసిందని, అవినీతి అధికారులను అడ్డుపెట్టుకొని ప్రభుత్వమే మోసం చేయించిందని ఆరోపించారు. అప్పుడు అడగలేని కొందరు పెద్దలు తమ వ్యక్తిగత స్వలాభం కోసం యాదవులను అడ్డుపెట్టుకొని రాజకీయాలు చేస్తున్నారని, అవి మానుకోవాల్సిందిగా హితవు పలికారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో ఎక్కడ యాదవులు పోటీ చేసినా, ఐక్యంగా ఇతర బీసీ వర్గాలను కలుపుకొని గెలిపించుకోవాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. గొర్రెల పెంపకం దారుల యాదవుల సమస్యలపై అనేకసార్లు మంత్రులకు విన్నవించడం జరిగిందని, భవిష్యత్తులో భారీ కార్యక్రమం చేపట్టి మన డిమాండ్లను ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకెళ్లాల్సిందిగా వక్తలు పిలుపునిచ్చారు. ఎన్సీడీసీ స్కీమును పునరుద్ధరించాలని, ఎన్ఎల్ఎం స్కీం లో బ్యాంకు గ్యారంటీ లేకుండా గొర్రెల పెంపకం దారులకు రుణాలు మంజూరు చేయాలని, మేనిఫెస్టోలో ప్రకటించినట్లుగా కాంగ్రెస్ పార్టీ యాదవులకు నిధులు మంజూరు చేయాలని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో సముచితమైన ప్రాధాన్యత నివ్వాలని, ప్రమాదవశాత్తు మరణించిన గొర్రెల కాపరికి 10 లక్షల రూపాయల ఎక్స్గ్రేషియా ప్రకటించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. సమావేశం అనంతరం అఖిల భారత యాదవ మహాసభ కూసుమంచి మండల అధ్యక్షులు, కార్యదర్శులుగా భారీ నాగేశ్వరరావు, కాకర్ల రాము, నేలకొండపల్లి మండలం మల్లెబోయిన శ్రీనివాస్ , మన్నె కృష్ణ, ఖమ్మం రూరల్ మండలం నడికొప్పుల గోపరాజును నియమించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పొదిలి సతీష, డిసిసిబి డైరెక్టర్ నూకల సైదులు యాదవ్, జిల్లా మహిళా కార్యదర్శి కనక బండి విజయలక్ష్మి గొర్రెల సంఘం అధ్యక్షులు సోమనబోయిన లింగయ్య యాదవ్, మొరిమేకల కోటయ్య, చేతుల నాగేశ్వరరావు భారీ సురేష్. పుట్ట ఉపేందర్. సత్తి వెంకన్న.చంద్రకాని రమణ,లిక్కి కృష్ణారావు యాదవ్, మారుతి ఎట్టయ్య, శీలం రవి, చెన్ను వెంకటరమణ జక్కుల యాదగిరి వేల్పుల సుశీల దాసరి వెంకన్న మన్నె కృష్ణయ్య, మరియు తదితరులు పాల్గొన్నారు

# అక్రమ కట్టడాలను ఏమాత్రం ఉపేక్షించేది లేదు నాగారం మున్సిపాల్ కమిషనర్








నివాస్ న్యూస్ / మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా

మేడ్చల్ జిల్లా నాగారం మున్సిపాల్ నాగారం లో ప్రధాణ రహదారి పక్కనే కోట్ల రూపాయల విలువచేసే ప్రభుత్వ స్థలాన్ని కొందరు భూకబ్జాకోర్లు కబ్జాలకు పాల్పడుతనరని ప్రభుత్వ స్థలంలో సర్వేనెంబర్354లో పై అంతస్తుల నిర్మాణాల పై స్పందించిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు దుర్గం శ్రీనాథ్ గౌడ్. వెంటనే అక్రమ నిర్మాణాలను తొలగించి ప్రభుత్వ స్థలాలను స్వాధీనం చేసుకోవాలని మేడ్చల్ కలక్టర్ కార్యాలయంలో ప్రజపాలణలో మరియు నాగారం మున్సిపాలిటీ కమిషనర్ కు దరఖాస్తు చేశారు. వెంటనే స్పందించిన నాగారం కమిషనర్ అక్రమంగా నిర్మించిన పై అంతస్తులను కంప్రేషర్ సహాయంతో కూల్చివేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అక్రమ కట్టడాలను ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదు అక్రమంగా నిర్మిస్తే తనకు ఫిర్యాదు చేయాలని తెలిపారు.

# కళ్లు నెత్తికెక్కాయా రా దిగిన స్కూల్ బస్సు కింద పడి నాలుగేళ్ల చిన్నారి మృతి

హైదరాబాద్ నివాస్ న్యూస్




ఫిబ్రవరి 6 కళ్లు నెత్తికెక్కాయా. కళ్లు కనిపించటం లేదా. కళ్లు మూసుకుని డ్రైవింగ్ చేస్తున్నారా.. పిల్లలను దింపిన తర్వాత ముందూ వెనకా చూసుకోవాల్సిన బాధ్యత స్కూల్ బస్సు డ్రైవర్, అటెండర్ కు లేదా. ఇదంతా ఎందుకు అంటారా.. హైదరాబాద్ సిటీలో జరిగిన ఘోరం అలాంటిది మరి.. 2025, ఫిబ్రవరి 6వ తేదీ సాయంత్రం జరిగిన ఈ ఘటన కన్నీళ్లు తెప్పిస్తుంది. పెద్ద అంబర్ పేటకు చెందిన రిత్విక అనే నాలుగేళ్ల చిన్నారి.. హయత్ నగర్ లోని శ్రీ చైతన్య టెక్నో స్కూల్ లో ఎల్.కే.జీచదువుతుంది. రోజు మాదిరిగానే గురువారం కూడా ఉదయం బస్సులోనే స్కూల్ కు వెళ్లింది. సాయంత్రం స్కూల్ అయిన తర్వాత.. స్కూల్ బస్సులో ఇంటికి వచ్చింది. ఇంటి దగ్గరకు వచ్చిన బస్సు నుంచి కిందకు దిగింది చిన్నారి రిత్విక.. బస్సు దిగిన చిన్నారి.. బస్సు నుంచి దూరంగా వెళ్లిందా లేదా.. బస్సు దగ్గరలో ఉందా.. బస్సు వెనకాల ఉందా అనే విషయాన్ని గమనించకుండానే బస్సు డ్రైవర్.. స్కూల్ బస్సును రివర్స్ చేశాడు. దీంతో బస్సు వెనకాల ఉన్న చిన్నారి రిత్విక స్కూల్ బస్సు టైర్ల కింద పడి నలిగిపోయింది. అప్పటికి స్పృహలోకి వచ్చిన బస్సు డ్రైవర్.. అటెండర్.. ఆ వెంటనే చిన్నారిని సమీపంలోని ఆస్పత్రికి తరలించారు. అప్పటికే ఆ చిన్నారి చనిపోయింది. స్కూల్ బస్సు అంటే ఎంత జాగ్రత్తగా ఉండాలి డ్రైవర్.. ముందూ వెనకా చూసుకోవాలి కదా.. నాలుగేళ్ల చిన్నారికి ఏం తెలుసు.. బస్సు ముందుకు వెళుతుందా వెనక్కి వస్తుందా అనేది.. ఈ ఘటన స్కూల్ బస్సు డ్రైవర్ నిర్లక్ష్యం వల్లే జరిగిందంటున్నారు స్థానికులు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నారు పోలీసులు.

# నూతన రోడ్లు, రోడ్ల మరమ్మతులకు 30 కోట్లు మంజూరు


## ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి కృషి అభినందనీయం




**నివాస్ న్యూస్ ప్రతినిధి**

నారాయణపేట జిల్లా.మఖ్తల్ కాంగ్రెస్ నేతలు...ఎమ్మెల్యేగా గెలిచిన నాటి నుంచి నియోజకవర్గ అభివృద్ధే తన ధ్యేయంగా డాక్టర్ వాకిటి శ్రీహరి గారు అహర్నిశలు శ్రమిస్తున్నారని, అందులో భాగంగానే తాజాగా మఖ్తల్ నియోజకవర్గంలో నూతన రోడ్లు, రోడ్ల మరమ్మతుల కోసం 30 కోట్ల 73 లక్షల నిధులు మంజూరు చేయించారని కాంగ్రెస్ నేతలు తెలిపారు. మక్తల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ప్రెస్ మీట్ లో మాట్లాడుతూ... మఖ్తల్ నియోజకవర్గంలో తాజాగా నూతన బీటీ రోడ్ల కోసం 15 కోట్లు, ఇతర చోట్ల రోడ్ల మరమ్మతుల కోసం 15 కోట్ల 73 లక్షలు మంజూరు అయ్యాయని అన్నారు. నూతన బీటీ రోడ్ల వివరాల్లోకి వెళితే... మాగనూరు మండల పరిధిలో మాగనూరు నుంచి అచ్చంపేట్ వరకు 4 కిలో మీటర్ల బీటీ రోడ్ నిర్మాణానికి 3 కోట్ల 80 లక్షలు, క్రిష్ణ మండల పరిధిలో క్రిష్ణ ఘాట్ నుంచి గుర్జాల్ గ్రామానికి 2 కిలో మీటర్ల బీటీ రోడ్ నిర్మాణానికి 2 కోట్ల 40 లక్షలు, ఉట్కూర్ మండల పరిధిలో బిజ్వార్ నుంచి కొత్తపల్లి మీదుగా ధన్వాడకు 2 కిలో మీటర్ల బీటీ రోడ్ నిర్మాణానికి కోటి 90 లక్షలు, నర్వ మండల పరిధిలో నర్వ నుంచి జక్కన్న పల్లి గ్రామానికి 3 కిలోమీటర్ల బీటీ రోడ్డు నిర్మాణానికి 2 కోట్ల 90 లక్షలు, అమర్ చింత మండల పరిధిలో చంద్రఘడ్ స్టేజి నుంచి నందిమల్ల వరకు 1.85 కిలోమీటర్ల నిర్మాణానికి కోటి 40 లక్షలు, జెడ్పి రోడ్డు నుంచి ధర్మాపూర్ వరకు 2.52 కిలోమీటర్ల బీటీ రోడ్ నిర్మాణానికి 2 కోట్లు, ఆత్మకూరు మండల పరిధిలో వీర రాఘవపూర్ నుంచి పామపురం వరకు 0.70 కిలోమీటర్ల బిటి రోడ్డు నిర్మాణానికి 60 లక్షల రూపాయలు మంజూరయ్యాయని అన్నారు. మొత్తం నియోజవర్గ పరిధిలో 16.07 కిలోమీటర్ల బీటీ రోడ్ నిర్మాణానికి 15 కోట్లు మంజూరైనట్లు తెలిపారు. ఇక రోడ్ల మరమ్మతుల విషయానికొస్తే.. మక్తల్ మండల పరిధిలోని కాచ్ వార్ నుంచి ఎడివెల్లి గ్రామం వరకు 3.60 కిలోమీటర్ల రోడ్ల మరమ్మతులకు 2 కోట్ల 34 లక్షలు, ముష్టిపల్లి నుంచి అనుగొండ గ్రామం వరకు ఒక కిలోమీటర్ రోడ్ మరమ్మత్తు కోసం 65 లక్షలు, నర్వ మండల పరిధిలో పిడబ్ల్యుడి రోడ్డు నుంచి లంకాల మీదుగా నర్వ వరకు 7 కిలోమీటర్ల రోడ్ల మరమ్మత్తు కోసం 4 కోట్ల 55 లక్షలు, మాగనూరు మండల పరిధిలో కొల్పూరు గ్రామం నుంచి ముడుమాల్ గ్రామం వరకు 4 కిలోమీటర్ల రోడ్డు మరమ్మత్తు కోసం 2 కోట్ల 60 లక్షలు, అమరచింత మండల పరిధిలో నందిమల్ల నుంచి మిట్ట నందిమల్ల గ్రామం వరకు 6.80 కిలోమీటర్ల రోడ్డు మనమ్మత్తు కోసం 4 కోట్ల 42 లక్షలు, ఆత్మకూరు మండల పరిధిలోని పిడబ్ల్యుడి రోడ్డు నుంచి మేడిపల్లి వరకు 1.80 కిలోమీటర్ల రోడ్డు మరమ్మతు కోసం కోటి 17 లక్షలు మంజూరయ్యాయని... మొత్తంగా నియోజవర్గ పరిధిలో 24.20

# విద్యుత్ సరఫరా నిలిపి వేయు ప్రాంతాలు.



**నివాస్ న్యూస్ / మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కీసర మండల్**

వేసవి యాక్షన్ ప్లాన్ కింది పనుల కారణంగా శుక్రవారం రోజున ఈ క్రింది ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపి వేయబడును.

1) కీసర సబ్ స్టేషన్ నుండి 11కెవి కాదేవి ఫీడర్ ఉదయం11:00 నుండి 02:00మధ్యానం వరకు, కవర్ చేయబడిన ప్రాంతాలు: కీసర గుట్ట గ్రామం, అశ్విత కళాశాల, మిషన్ భగీరథ సేవ, మరియు అంకిరెడ్డి ఎన్క్లేవ్ వరకు.

# కీసర పోలీస్ స్టేషన్ నూతన సీఐగా శ్రీనివాస్ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా కలసి శుభాకాంక్షలు తెలిపిన ఉద్ధమర్రి సోమన్న



**నివాస్ న్యూస్ / మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కీసర మండల్**

కీసర పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కస్పరాజు శ్రీనివాస్ కు కీసర మండల మాజీ వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు ఉద్ధమర్రి సోమన్న పుష్పగుచ్ఛం అందించడంతో పాటు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "ప్రజలకు భద్రత భరోసా కల్పించడంలో పోలీసు శాఖ శ్రీరామరక్షలా ఉండాలి" అని అభిప్రాయపడ్డారు. తమ వంతుగా ఎల్లవేళలా పోలీసు శాఖకు సహకారం అందిస్తామని ఉద్ధమర్రి సోమన్న తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఎస్ అడ్మిన్ ఎస్సై నాగరాజు, ఎస్సైలు శ్రీనివాస్ రెడ్డి, హరి ప్రసాద్, సిహెచ్. నర్సింహ, కృష్ణ, రఘూ, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

# కుటుంబ కలహాలతో ఆత్మహత్య చేసుకుని ఏ ఆర్ ఎస్ ఐ మృతి




**ములుగు జిల్లా నవాస్ న్యూస్ ఫిబ్రవరి 6**

ములుగు జిల్లా గోవిందరావుపేట మండలం పస్రా లో విషాద ఘటన చోటు చేసుకుంది, భద్రాది కొత్తగూడెం జిల్లా బయ్యారంలో ఏ ఆర్ ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న నర్సయ్య ఈరోజు ఉదయం ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. నరసయ్య భార్య సునీత ప్రభుత్వ ఉపాధ్యాయు లుగా విధులు నిర్వహిస్తుం ది, భార్యాభర్తల మధ్య నెలకొన్న గొడవల వల్లనే నర్సయ్య,ఆత్మహత్య చేసుకున్నాడని, మృతుని బంధువులు ఆరోపిస్తున్నారు. భార్య సునీత పై చర్యలు తీసుకోవాలని మృతుని బంధువులు డిమాండ్ చేస్తున్నారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు,

# రూరల్ మండలంలో బి ఆర్ ఎస్ పార్టీ కి బిగ్ షాక్

## మంత్రి పొంగులేటి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్న బి ఆర్ ఎస్ నాయకులు





**ఖమ్మం రూరల్,ఫిబ్రవరి 6,**

పాలేరు నియోజక వర్గంలోని ఖమ్మం రూరల్ మండలం ఆరెంపుల గ్రామానికి చెందిన మండల కో ఆప్షన్ మెంబర్ షేక్.దావూద్, మండల బి.ఆర్.ఎస్ నాయకులు పప్పుల.రమణ మరియు పలు బి.ఆర్.ఎస్ కుటుంబాలు, జిల్లా కాంగ్రెస్ నాయకులు బండి జగదీష్ ఆద్వర్యంలో హైదారాబాద్ మంత్రి క్యాంప్ కార్యాలయంలో రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సమక్ష్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆరెంపుల గ్రామానికి చెందిన బి.ఆర్.ఎస్ కార్యకర్తలు షేక్ మాలి, పఠాన్ మాల్సూర్,షేక్ కరీం,షేక్ యాకుబ్ పాషా, హైమత్ షేక్, పప్పుల ఫణి కుమార్,మధు,షేక్ దాదాసాహెబ్, షేక్ అజహర్, షేక్ మౌలాలి,షేక్ సుభాని తదితర కుటుంబాలు కాంగ్రెస్ పార్టీ లో చేరారు.

# పొమ్మన లేక పొగ పెడుతున్నారా..?

## ఈ ప్రభుత్వానికి నిజంగా రైతు భరోసా వేసే ఆలోచన ఉందా..?
## టకీ టకీ అనే మెసేజ్ కోసం కొత్తగూడెం రైతులు ఎదురుచూస్తున్నారు
## : బి ఆర్ ఎస్ టౌన్ నాయకులు పూర్ణచందర్

**నివాస్ న్యూస్ కొత్తగూడెం**




రైతు భరోసా డబ్బులను రైతుల ఖాతాల్లో జమ చేసే ఆలోచన ఈ ప్రభుత్వానికి ఉందా అని పార్టీ కొత్తగూడెం టౌన్ నాయకులు పూర్ణచందర్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కొత్తగూడెం మండల పరిధిలోని రైతుల ఖాతాల్లో రైతు భరోసా నిధులు జమ కావడం లేదన్నారు. టకీ టకీ అనే మెసేజ్ కోసం రైతులు ఎదురుచూస్తున్నారని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఇటీవల గ్రామ సభలు నిర్వహించి నాలుగు పథకాలను అమలు చేస్తున్నట్లు చెప్పి, ఉపాధి హామీ పథకం లింకు పెట్టి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని కొత్తగూడెం మున్సిపాలిటీలో అటకెక్కించారని అన్నారు. ఇప్పటికే మున్సిపాలిటీ పరిధిలో ఉన్న రైతు కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం అమలు చేయాలంటూ హైకోర్టు వివరణ అడిగిందని గుర్తు చేశారు. ఇప్పుడు ప్రతి మండలంలోని ఓ గ్రామాన్ని ఎంపిక చేసి వారి ఖాతాలో రైతు భరోసా నిధులు జమ చేస్తున్నామని చెబుతున్నారు. మరి కొత్తగూడెం టౌన్ పరిధిలోని చిట్టిరామవరం ప్రాంతంలో ఉన్న రైతుల పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. ఇక్కడ అధికారిక లెక్కల ప్రకారం 253 మంది రైతులు రైతు భరోసా డబ్బు కోసం ఎదురుచూస్తున్నారని వెల్లడించారు. ఖరీఫ్, రబీ సీజన్లకు కోత పెట్టి, మునిసిపాలిటీ పేరుతో ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకానికి వాత పెట్టారని ఎద్దేవా చేశారు. పంట వెయ్యాల్సిన సమయంలో పెట్టుబడి సాయంగా అందించాల్సిన ఈ పథకాన్ని ఫిబ్రవరి,మార్చి నెలలో వేస్తామని చెప్పడం దేనికి నిదర్శనం అని అన్నారు. రైతు భరోసా అమలుపై ప్రభుత్వం రైతులకు క్లారిటీ ఇవ్వాలని డిమాండ్ చేశారు.

# అగ్రవర్ణాల ఒత్తిడితో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న గారికి షోకాజ్ నోటీసు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ

**నివాస్ న్యూస్ ప్రతినిధి**





Phone : 040-24603718
040-24602484
Fax : 040-24602383
040-24601254

TELANGANA PRADESH CONGRESS COMMITTEE
GANDHI BHAVAN, HYDERABAD - 500001

Dr. G. Chinna Reddy
Former Minister – Chairman, DAC

Show cause notice – 5-2-25

The Disciplinary Action Committee of TPCC has received many representations, complaints and memoranda from the party cadre as well as from the OBC associations for burning the caste census report which heart the sentiments of the BCs in Telangana State.

You have also rushed to the press and used the filthy verbal language against the caste census which is the brainchild of our beloved leader Shri Rahul Gandhi ji, LoP – Lok Sabha & former President, All India Congress Committee and party is treating your utterances against the party leadership's decision. Everyone knows that Telangana State is the first State which had completed the caste census within fifty days and created history in the annals. The census has proved that more than fifty six percent of population belong to backward classes, including 10% of Muslim minorities which was announced by the Honourable Chief Minister on the floor of the House, on 4-2-25 after thorough discussion in the state cabinet. The long pending demand of categorization of SCs also took place on the floor of the House, yesterday itself.

Everyone in the state has appreciated the stupendous task completed by the Telangana State Government towards Caste Census within fifty days and Categorization of SCs into three groups. You are trying to fulfil your personal agenda keeping aside the party's interest. Congress party belongs to every individual irrespective of caste, religion and region.

Being a Member of Telangana Legislative Council, you have violated the norms, guidelines and procedure of the Indian National Congress party's constitution in broad daylight. Mightily, you have forgotten that the party has given you "BB" form and helped you to get elected as MLC from the Graduate constituency of Warangal, Khammam and Nalgonda.

Hence, you are hereby directed/instructed to submit your explanation within a week i.e., 12-2-205 from the date of this SHOW CAUSE NOTICE issued failing which it will be construed that you have no explanation to offer and stern/serious action will be initiated against you as per the procedures of the CONSTITUTION OF INDIAN NATIONAL CONGRESS party. For ratification, we are transmitting the same to the AICC for necessary action.

Your explanation has to be reached on or before February 12, 2025, failing which strong action will be initiated as per the norms of Congress party constitution.

G. Chinna Reddy
Dr. G. Chinna Reddy

Ch. Naveen @ Teenmaar Mallanna, MLC
Flat No. 103 and 104, Nirmala Kubera Heights
Villa No. 49, Peerzadiguda, Hyderabad – 500 092

ప్రభుత్వం అధికారికంగా చేసిన సర్వే పత్రాలను తీన్మార్ మల్లన్న తగలబెడుతే కాంగ్రెస్ పార్టీ షోకాజ్ నోటీసులు ఇవ్వడం ఏంటి విడ్డూరంగా... ప్రభుత్వం వేరు పార్టీ వేరు కదా..!!!అవును....ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేసిన కులగణన సర్వేలో బీసీల జనాభాను తగ్గించినందుకు నిరసనగా ఒక బీసీ నేతగా ఆ పత్రాలను తగబెట్టాడు...ఇక్కడ పార్టీ లైన్ కు ప్రభుత్వం చేసిన సర్వేకు ఏం సంబంధం అని మనం ఆలోచించాల్సిన ప్రశ్న..???కులగణనలో బీసీలకు అన్యాయం జరిగిందని తీన్మార్ మల్లన్న ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడితే కాంగ్రెస్ పార్టీ లైన్ దాటి మాట్లాడాడు అని షోకాజ్ నోటీసు ఇవ్వడం ఆశ్చర్యానికి గురిచేస్తుంది,ప్రభుత్వ విధానాల్లో తప్పులు ఉంటే ప్రజలెన్నుకున్న ప్రజా ప్రతినిధిగా దానిపై మాట్లాడే హక్కు లేదా..? దానికి పార్టీ లైన్ కు ముడిపెట్టి షోకాజ్ నోటీసులు ఇవ్వడం అంటే గొంతు నొక్కడమే కదా,ఇదేనా కాంగ్రెస్ పార్టీ రాహుల్ గాంధీ గారి విధానం,అక్కడ పార్లమెంట్ లో రాహుల్ గాంధీ గారేమో కేంద్ర బీజేపీ ప్రభుత్వ హయంలో ఓబీసీలకు అన్యాయం జరుగుతుంటే బీజేపీ బీసీ ఎంపీలు ఎవ్వరూ నోరు తెరవడం లేదని అంటాడు,ఇక్కడ బీసీలకు అన్యాయం జరుగుతుందని తెలిసి రాహుల్ గాంధీ ఆలోచన విధానాన్ని ఆదర్శంగా తీసుకొని గొంతెత్తి మాట్లాడుతున్న. ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నపైన క్రమశిక్షణ చర్యలు అంటూ షోకాజ్ నోటీసులు అట..ఇదేం ద్వంద వైఖరి.రెండవది...కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ప్రకారం బీసీలకు స్థానిక సంస్థల్లో 42% శాతం రిజర్వేషన్ ఇచ్చి తీరుతాం అని కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ గారిచే ప్రకటించారు,అంటే వారి దృష్టిలో అప్పటికే బీసీలు సగానికి పైగా తెలంగాణ రాష్ట్రంలో ఉన్నారనే క్లారిటీ వాళ్ళకుంది... కాబట్టి వారికి 42% శాతం ఇవ్వొచ్చు అనే కదా వారు ఆనాడు ప్రకటించారు...మరి ఇప్పుడు కులగణనలో బీసీల జనాభా శాతం ఎలా తగ్గింది..???బీసీలు ఉన్నదే 46% శాతం కాబట్టి వారికి 42% శాతం ఇవ్వడానికి వీలు ఉండదని ఇప్పుడు చెప్తున్నారు..మరి ఆనాడు ప్రకటించే ముందు యేడికి పోయింది మీ సోయి..రాహుల్ గాంధీ చెప్పింది,ఆయన ఎన్నికల నాడు ఇచ్చిన హామీని అధికారంలోకి వచ్చాక కాంగ్రెస్ ప్రభుత్వం చేయలేదనే కదా మల్లన్న అడిగింది...దీనికి షోకాజ్ నోటీసులా

ఇకపోతే మూడవది.... బీసీ రాజకీయ యుద్ధ బేరి సభలో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న రెడ్డిలపై అనుచిత వ్యాఖ్యలు చేశాడు, రెడ్డిలందరు బీసీల ఉలిచ్చ తాగాలని అన్నాడని ఓ లొల్లి పెడతున్నాయ్ రెడ్డి సంఘాలు...ఐతే ఇక్కడ ఒక క్లారిటీ ఇవ్వదల్చుకున్నాం....తీన్మార్ మల్లన్న ఎక్కడ తనకు తాను ఆ అంశం పై మాట్లాడలేదు....ఎవడో మహేష్ రెడ్డి అనే లుచ్చా గాడు లైవ్ కామెంట్ లో బీసీలు అందరు ఎప్పటికీ రెడ్డిల ఉలిచ్చ తాగి బతకాలి అని అంటే వానికి కౌంటర్ గా ఎవని ఉలిచ్చ ఎవడు తాగుకుంటూ ఇన్నెండ్లు బ్రతుకుతున్నారు అని అన్నాడే తప్ప అందరూ రెడ్డిలను ఎక్కడ కూడా అనలేదు,అసలు రెడ్డిల పేరే ఎత్తలేదు..కావాలంటే ఆ రోజు జరిగిన సభలో తీన్మార్ మల్లన్న స్పీచ్ వింటే అందరికీ మరీ ముఖ్యంగా మమ్మల్నే అన్నాడని తెగ ఫీల్ అయిపోతున్న రెడ్డి సంఘాల సోదరులకు ఒక క్లారిటీ వస్తుందిఫైనల్ గా మేము చెప్పదలచుకున్నది ఏంటంటే తీన్మార్ మల్లన్న వ్యతిరేకించింది,నిరసన తెలిపింది రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన కులగణన రిపోర్ట్ పైన మాత్రమే....కులగణనకు కాంగ్రెస్ పార్టీకి సంబంధం లేదు అది ప్రభుత్వం ప్రజల సొమ్ముతో చేసిన సర్వే...అది నచ్చకపోతే విమర్శించే హక్కు ప్రతి పౌరునికి మరీ ముఖ్యంగా ప్రతి బిసికి ఉంటుంది.కులగణన రిపోర్టుతో తమ వర్గాలకు జరుగుతున్న అన్యాయంపై ఎవరైనా మాట్లాడితే ఇగో మల్లన్నకు ఇచ్చినట్టే షోకాజ్ నోటీసు ఇస్తాం అని మిగితా బీసీ ప్రజా ప్రతినిధులను హెచ్చరించినట్టు ఉంది ఈ షోకాజ్ నోటీసు ఇవ్వడం చూస్తుంటే....బలహీనుల వైపు గొంతుకలు లేకుండా కొన్ని అగ్రవర్ణాల శక్తులు చేస్తున్న కుట్రలో భాగమే ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నకు షోకాజ్ నోటీసు ఇవ్వడం అని బీసీ సమాజం భావిస్తుంది...

# మంత్రి సీతక్క చొరవతో... చర్లపల్లి నాలా కబ్జాలపై కదలిన ప్రభుత్వ యంత్రాంగం





**నివాస్ న్యూస్ / మేడ్చల్**

మల్కాజిగిరి జిల్లా రాష్ట్ర యంగ్ లీడర్స్ ఉపాధ్యక్షుడు బూడిద ప్రేమ్ కుమార్ గౌడ్, చర్లపల్లి డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్ నిమ్మల భాను తేజ గౌడ్,చర్లపల్లి కాలనీల సమాఖ్య సిసిఎస్ ఆందోళనతో కదిలిన యంత్రాంగం. మేడ్చల్ జిల్లా : కాప్రా మండల తహసిల్దార్ సుచరిత ఆదేశాల మేరకు ఆర్ఐ, సర్వేయర్లు, ఇరిగేషన్ అధికారులు ఆక్రమణలు జరిగిన చోటికి చేరుకుని విచారణ చేపట్టారు. ఉప్పల్ నియోజకవర్గం కాప్రా సర్కిల్ 3 వ డివిజన్ చర్లపల్లి పరిధిలోని చిన్న చెర్లపల్లి నుండి ఐజి కాలనీ వెళ్లే ప్రధాన రహదారి మార్గంలో ఉన్న నాలా కల్వర్టు ఆనుకొని అక్రమ నిర్మాణాలపై నిన్న గాంధీభవన్ లో మంత్రి సీతక్కకు వినతిపత్రం అందించిన రాష్ట్ర యంగ్ లీడర్స్ ఉపాధ్యక్షుడు బూడిద ప్రేమ్ కుమార్ గౌడ్. వెంటనే మంత్రి సానుకూలంగా స్పందించి బఫర్ జోన్ లో అక్రమ నిర్మాణాలు చేపడుతున్నవారు ఎంతటి వారైనా ఉపేక్షించబోమని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చెరువులు, నాళాలు అనుకొని ఉన్న బఫర్ జోన్లలో అక్రమ నిర్మాణాలపై ఉక్కుపాదం మోపేందుకు ప్రతిష్టాత్మకంగా హైడ్రాను నియమించడం జరిగింది పేర్కొన్నారు, బఫర్ జోన్ లోని అక్రమ నిర్మాణాలపై విచారణ జరిపి అక్రమార్కులపై కఠిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగింది, మంత్రి ఆదేశానుసారం ఇరిగేషన్ ఏఈ సుధీర్, కాప్రా మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్ రమేష్ ,మండల సర్వేయర్ మహేందర్, సంబంధిత అధికారులు కబ్జాకు గురైన స్థలానికి చేరుకొని ప్రాథమిక విచారణ చేపట్టి అక్రమ నిర్మాణాలు, నిర్మాణాదారులపై తగిన చర్యలు తీసుకుంటామని వెల్లడించారు...

# ఇంటర్ పరీక్షలకు పకడ్బందీగా ఏర్పాట్లు

శ్రీకాకుళం :జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆదేశించారు. ఇంటర్ పరీక్షల ఏర్పాట్లపై కలెక్టరేట్‌లోని తన ఛాంబరులో అధికారులతో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలని, పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ కళాశాలల్లో శతశాతం ఉత్తీర్ణత సాధించాలని సూచించారు. అన్ని కేంద్రాల్లో సిసి కెమెరాలు ఎలాంటి సాంకేతికలోపం లేకుండా చూసుకోవాలని స్పష్టం చేశారు. పరీక్షా కేంద్రాల వద్ద అత్యవసర మందులతో పాటు వైద్య సిబ్బంది విధులు నిర్వర్తించాలని, మెడికల్ కిట్స్, ఒఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. నిర్దేశించిన సమయానికి విద్యార్థులు కచ్చితంగా పరీక్షా కేంద్రాలకు హాజరు కావాల్సి ఉంటుందన్నారు. గతానుభవాలను దృష్టిలో ఉంచుకొని ఏవైనా సమస్యలు, లోటుపాట్లు ఉంటే పరీక్షలకు ముందే వాటిని గుర్తించి పరిష్కరించుకోవాలని సూచించారు. విద్యార్థులు సమయానికి చేరుకునేలా ప్రణాళిక బద్ధంగా ఆయా రూట్లలో బస్సులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు

# "ఉక్కులో పదవీవిరమణ చేసిన ఉద్యోగుల జీవన మనుగడకు యాజమాన్యం సహకరించాలి":సీఐటీయూ ప్రధాన కార్యదర్శి ఎన్ రామారావు!





**గాజువాక, నివాస్ న్యూస్ ఫిబవరి 6**

శక్తి సామర్థ్యాన్ని దారబోసి పరిశ్రమ పురోగతికి జీవితాంతం అహర్నిశలు విశేషమైన కృషిని చేసి పదవీవిరమణ చేసిన ఉక్కు కార్మికుల జీవన మనుగడకు అవసరమైన సంపూర్ణ సహాయ సహకారాలను అందజేయడమే కాకుండా వారి ప్రశాంతమైన జీవన వికాసానికి ఉక్కు యాజమాన్యం సహకరించాలాని ఉక్కు సీఐటీయూ ప్రధాన కార్యదర్శి ఎన్ రామారావు డిమాండ్ చేశారు,గాజువాక నియోజకవర్గంలో ఉన్న(జీవీఎంసీ)75వ వార్డులో ఉన్న పెదగంట్యాడ ఉక్కు సామాజిక భవనం(సీడబ్ల్యుసీ)లో ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్(ఈపీఎఫ్)95 పెన్షనర్ల సమావేశాన్ని సీఐటీయూ పెదగంట్యాడ శాఖ అధ్యక్షులు కణితి అప్పలరాజు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది,ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సీఐటీయూ జిల్లా అధ్యక్షులు కే దీనబంధు,ఉక్కు సీఐటీయూ ప్రధాన కార్యదర్శి ఎన్ రామారావు హాజరై పెన్షన్ దారులను ఉద్దేశించి మాట్లాడుతూ కేంద్ర ఆర్థిక శాఖామాత్యులు నిర్మలా సీతారామన్ ఈనెల(ఫిబ్రవరి)ఒకటో తారీఖున పార్లమెంటులో బడ్జెట్ ప్రవేశపెట్టడం జరిగిందని,గతంలో పెన్సనర్లకు హామీనిచ్చి కూడా బడ్జెట్లో మొండిచెయ్యి చూపించారని,కేంద్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి పదవీవిరమణ చేసిన ఉద్యోగులకు నెలకు తొమ్మిది వేల రూపాయలను పెన్షన్ను.దానికి అనుగుణంగా డీఏ ఇస్తూ.భార్యాభర్తలిద్దరికీ మెడికల్ సౌకర్యాన్నీ,రైల్వే ఛార్జీల్లో 50% రాయితీని..అర్హులైన వారందరికీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం వారిచే తెలుపు రేషన్(రైస్)కార్డు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు,అంతేకాకుండా దేశ వ్యాప్తంగా పెన్సనర్లు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై ఈనెల 11,12తేదీల్లో న్యూఢిల్లీలో జరుగుతున్న ధర్నాకు మద్దతుగా,విశాఖలో ఉన్న ద్వారకా బస్ స్టేషన్ దగ్గర మహా విశాఖ నగరపాలక సంస్థ(జీవీఎంసీ)ప్రధాన కార్యాలయం ఎదురుగా ఉన్న జాతిపిత మహాత్మాగాంధీ విగ్రహం వద్ద నిర్వహిస్తున్న భారీ నిరసన కార్యక్రమంలో పెన్సనర్లందరూ అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు,ఈ కార్యక్రమంలో పిట్ట గురునాథ రెడ్డి,నమ్మి అప్పలనాయుడు, వెంకట్రావు,సింహాచలం, సోమునాయుడు,పెన్సనర్లు,తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మనం నిష్కల్మషమైన మనస్సుతో చేసిన సేవలే ప్రజా హృదయాల్లో చిరస్మరణీయంగా నిలుస్తాయి రోటరీ క్లబ్ అధ్యక్షులు సిరట్ల శ్రీనివాస్(వాసు)

## ఘనంగా ఫ్రీ హెూమియో క్లినిక్ ఛైర్మన్ విక్టర్ రాజు వర్ధంతి





**గాజువాక, నివాస్ న్యూస్ ఫిబ్రవరి 6**

పేదప్రజల అభ్యున్నతికి అంకితభావంతో విస్తృతమైన సేవలను అనిర్వచనీయమైన రీతిలో నిష్కల్మషమైన మనస్సుతో నిస్వార్థంగా అందించిననాడే ప్రజా హృదయాల్లో మనకంటూ ఒక ప్రత్యేకమైన స్థానం ఏర్పడుతుందని రోటరీ క్లబ్ అధ్యక్షులు,వైయస్సార్సీపీ సేవాదళ్ విభాగం ఉమ్మడి విశాఖపట్నం జిల్లా మాజీ అధ్యక్షులు,విశాఖపట్నం అంతర్జాతీయ విమానాశ్రయం యూజర్స్ అసోసియేషన్ మాజీ సభ్యులు,మహా విశాఖ నగరపాలక సంస్థ(జీవీఎంసీ)72వ వార్డు వైయస్సార్సీపీ ఇంఛార్జ్ సిరట్ల శ్రీనివాస్(వాసు)అన్నారు,గాజువాక నియోజకవర్గంలోనున్న జీవీఎంసీ 72వ వార్డు పరిధిలో ఉన్న సమతా నగర్లో"గాజువాక సమత రోటరీ క్లబ్"ఆధ్వర్యంలో"రోటరీ ఫ్రీ హెూమియో క్లినిక్"లో క్లినిక్ వ్యవస్థాపక ఛైర్మన్,రోటరీయన్,కీర్తిశేషులు విక్టర్ రాజు వర్ధంతి సందర్భాన్ని పురస్కరించుకుని గాజువాక రోటరీ క్లబ్ సభ్యులందరూ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రోటరీ క్లబ్ అధ్యక్షులు సిరట్ల శ్రీనివాస్(వాసు)తన అమృత హస్తాల మీదుగా అంధులకు"స్మార్ట్ విజన్ కళ్లజోళ్లు"ను రోటరీ క్లబ్ సౌజన్యంతో ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది,అనంతరం జరిగిన సమావేశంలో సిరట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ ఒక్కొక్క కళ్లద్దాల ఖరీదు ముప్పై వేల రూపాయలనీ,ఈ కళ్లద్దాలు పెట్టుకోవడం వల్ల చూపు లేని వారికి 75% చూపు ఉన్నట్టేనని,అంతేకాకుండా స్మార్ట్ ఫోన్ కు అనుసంధానమై ఈ కళ్లద్దాలు నిరంతరం పనిచేస్తాయని అంధుల హర్షధ్వానాలు కేరింతలు నడుమ సగౌరవంగా తెలియజేశారు,అనంతరం పేదప్రజల ఉన్నతికి అహర్నిశలు శ్రమించిన మహెూన్నత వ్యక్తి స్వర్గీయ.విక్టర్ రాజు కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ముప్పై వేల మంది పేద బడుగు బలహీన అట్టడుగు వర్గాల మహిళలకు వృద్ధులకు చీరలను పంపిణీ చేశారు,ఈ కార్యక్రమంలో వినాయక నగర్ ఫ్లాట్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ మాజీ ప్రధాన కార్యదర్శి చుక్క ఈశ్వరరావు,వైయస్సార్సీపీ సీనియర్ నాయకులు చంద్రా మధుసూదన్ రెడ్డి,గాజువాక రోటరీ క్లబ్ ప్రతినిధులు లక్ష్మణరావు,నరాయ్యనారాయణ,హేమంత్,గౌరీ,వెంకటరావు,ధనలక్ష్మి,"రోటరీ ఫ్రీ హెూమియో క్లినిక్"వ్యవస్థాపక ఛైర్మన్ స్వర్గీయ.విక్టర్ రాజు కుటుంబ సభ్యులు విజయ్,వినోద్,విజేత్, మహిళలు,గృహిణులు, యువతీ యువకులు,రోటరీ క్లబ్ ప్రతినిధులు సభ్యులు,యోగ సభ్యులు,సమతా నగర్ కాలనీవాసులు,తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# టీకా వికటించి శిశువు మృతి




**రాజన్నసిరిసిల్ల జిల్లా నివాస్ న్యూస్ ఫిబ్రవరి 6**

నేరెళ్ళ గ్రామానికి చెందిన లలిత – రమేష్ దంపతుల 45 రోజుల వయసుగల కూతురుకు నేరెళ్ళ పీహెచ్సీలో టీకా వేయించారు అయితే ఇంటికి వెళ్ళాక పాప అపస్మారక స్థితిలోకి వెళ్లడంతో తిరిగి ఆసుపత్రికి తీసుకరాగా అప్పటికే పాప మరణించినట్లు డాక్టర్లు నిర్ధారించారు దీంతో పాప మృతికి అధికారుల నిర్లక్ష్యమే కారణమని ఆరోపిస్తూ ధర్నాకు దిగిన కుటుంబసభ్యులు

# ఇంద్రకీలాద్రిలో ఐదుగురిపై ఈవోవేటు

## ఇంద్రకీలాద్రిపై ఇద్దరు పర్మినెంట్ ఎంప్లాయిస్ సస్పెండ్. ముగ్గురు ఔట్సోర్సింగ్ ఉద్యోగులు శాశ్వతంగా తొలగింపు



**విజయవాడ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 6**

ఇంద్రకీలాద్రిపై వీఐపీ దర్శనాలు చేయించి ఉద్యోగుల సొంత ఖాతాలో నగదు జమ చేసిన విషయంలో ఐదుగురు ఉద్యోగులపై చర్యలు తీసుకున్న ఈవో ఇటీవల తనిఖీల్లో ఒకరిని పట్టుకుని ఈవో పోలీసులకు ఫిర్యాదు చేయాగా...అంతర్గత విచారణ జరిపి ఇద్దరు శాశ్వత ఉద్యోగులను సస్పెండ్ చేశారు. మరో ముగ్గురు ప్రైవేటు ఉద్యోగులను విధుల నుంచి తొలగించారు. ఘటనపై మరింత లోతుగా దర్యాప్తు జరిపి ఇంకొంతమందిని తొలగించేయోచనలో అధికారులు తప్పుచేసిన వారిపైకఠిన చర్యలు తీసుకుంటామని తెలిపిన ఈవో రామచంద్ర మోహన్

# సొమ్ము దేవుడిది సోకు అధికారులది (కబ్జాదారులు) : సుప్రీంకోర్టు హైకోర్టు న్యాయవాది

**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 6**



మా తాత, స్వర్గీయ పిట్టా అప్పల స్వామి రెడ్డి, (నూగూరు) వెంకటాపురం లో వేంకటేశ్వర స్వామి దేవస్థానం కు 27 ఎకరాల భూమి మొర్ర వాని గూడెం రెవెన్యూ గ్రామంలో సర్వే నంబర్ 97, 98,100 భూమిని విరాళంగా అందజేశారు. అప్పటి ఆలయ ధర్మకర్త కు భూమి 27 ఎకరాలు స్వాదీన పరచినారు. అప్పటి ధర్మ కర్త ఎస్.ఆర్.ఆర్ కృష్ణ0 రాజు మరణం తరువాత ఎస్ ఆర్.ఆర్. రంగ రాజు వారసత్వ ధర్మ కర్తగా బాధ్యతలు స్వీకరించి కౌలు సొమ్ము కాజేసి , తన బినామీ దార్ల పేరు మీద దేవుని సొమ్ము రెవెన్యూ అధికారులు సహాయంతో దేవుని భూమి 13 ఎకరాలపాస్ బుక్ లు చట్ట వ్యతి రేకంగా ఇవ్వడం జరిగింది. గోదావరి నది పరివాహక ప్రాంతం లో ఈ భూమి వుండడంతో 27 ఎకరాల భూమి లో ఇసుక మేటలు వేసిన ది. రెవిన్యూ అధికారులు దివంగత ఎస్. ఆర్.ఆర్. రంగ రాజు పుత్రుడు కిరణ్వర్మ రెవెన్యూ అధికారులు సహాయంతో ఇసుక తవ్వకాలు జరిపి కోట్ల రూపాయలు అక్రమంగా రవాణా చేసి దండు కొన్నారు. ఇసుక తవ్వకాలు లో వచ్చిన సొమ్ము దేవునికి చెంద కుండా , లెక్కలలో చూపకుండా ప్రజలను భక్తులను మోసం చేస్తున్నారని పిట్టా అప్పల స్వామి రెడ్డి మనమడు ,సుప్రీం కోర్టు న్యాయ వాది పిట్టా శ్రీనివాసరెడ్డి తెలిపారు . కోట్ల రూపాయల ఇసుక సొమ్ము గత కొన్ని సంత్సరాలుగా దోచుకున్న ఎండోమెంట్ అధికారులు, ఇఓ సత్యనా రాయణ , కిరణ్ వర్మ, రెవెన్యూ అధికారులు మీద చర్యలు తీసుకోవాలని , సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ సంజీవ్ ఖన్నా కి, హైకోర్టు చీఫ్ జస్టిస్ సుజయ్ పాల్ కి, ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ కి,కేంద్ర మంత్రులు అమిత్ షా గారికి కిషన్ రెడ్డి కి బండి సంజయ్ కి, ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కి, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ కి వినతి పత్రాలు పంపి నట్లు తెలిపారు. కోట్ల రూపాయల ఆదాయం దోచుకున్న వారిమీద సీబీఐ , ఈడి, ఏ.సి.బి ద్వారా విచారణ జరిపి దోషులను సస్పెండ్ చేసి తీహార్ సెంట్రల్ జైలుకు తరలించాలని సుప్రీం కోర్టు న్యాయ వాది పిట్టా శ్రీనివాసరెడ్డి విజ్ఞప్తి చేశారు. జారీ చేసి న దొంగ పాస్ బుక్ లను వెంటనే రద్దు చేయాలని, తప్పుడు పాస్ బుక్ లను జారీ చేసిన అధికారుల మీద చర్యలు తీసుకోవాలని,కేసులు నమోదు చేయాలని, ఏసీబీ అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని పిట్టా శ్రీనివాసరెడ్డి వినతి పత్రం లో తెలిపారు.

# వరంగల్ ఏజే మిల్స్ కాలనీ పోలీసులకు హైకోర్టు సమాన్లు జారీ



**వరంగల్, నివాస్ న్యూస్ ఫ్రబవరి 6**

ఈనెల 21న ఏజే మిల్స్ కాలనీ పోలీసులు కోర్టుకు హాజరు కావాలని ఆదేశాలు జారీ చేసిన హైకోర్టు. ఓ భూవివాదం కేసులో బాధిత వ్యక్తికి రక్షణ కల్పించాలని ఆదేశాలు జారీ చేసిన హైకోర్టుకోర్టు ఉత్తర్వులను పక్కనపెట్టి బాధిత వ్యక్తిపై కేసు నమోదు చేసిన మిల్స్ కాలనీ పోలీసులు.తిరిగి కోర్టును ఆశ్రయించిన బాధితుడు.కోర్టు ఆదేశాలను దిక్కరించిన పోలీసులకు సమాన్లను జారీ చేసిన న్యాయస్థానం..

# భూపాలపల్లి జిల్లా కాటారంలో ఘోర రోడ్డు ప్రమాదం



**భూపాలపల్లి జిల్లా నివాస్ న్యూస్ 6**

భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌక్ వద్ద ఈరోజు మధ్యాహ్నం ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది, పోలీసుల వివరాల ప్రకారం.. కాటారం మండలంలోని సబ్ స్టేషన్ పల్లి కి చెందిన తోట రవి అనే వ్యక్తి ద్విచక్ర ఇంటికి వెళుతుండగా కాళేశ్వరం నుండి భూపాలపల్లికి వెళ్తున్న ఇసుక లారీ బైకును ఢీకొట్టడంతో తోట రవి అనే వ్యక్తి కింద పడిపోగా.అతని కాళ్లు పై నుండి లారీ టైరు వెళ్లడంతో తీవ్ర గాయాలయ్యాయి.తీవ్ర గాయాలైన రవిని హనుమకొండ హాస్పిటల్ కి తరలించినట్లు తెలిసింది కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు..

# గొలుసులతో బంధించి పంపేశారు! అంటూ షోషల్ మీడియా లలో హల్చర్ అక్రమ వలసదారులపై అమెరికా అమానవీయ చర్య

**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 6**



అక్రమ వలసదారులను అమావీయరీతిలో తమ దేశం నుంచి అమెరికా వెళ్లగొడుతోంది. అమెరికా నుంచి 104 మందిని ఇండియాకు వచ్చేశారు. వారు చెబుతున్న విషయాలు సంచలనంగా మారుతున్నాయి. అక్రమ వలసదారుల విషయంలో అమెరికా రాయబార కార్యాలయం చేపట్టిన చర్యలు విమర్శలకు దారి తీస్తున్నాయి. మొదట అక్రమ వలదారులుగా గుర్తించిన వారిని ప్రత్యేక క్యాంపులకు తరలించారు. అక్కడ వారిని ఎవరితో మాట్లాడనీయకుండా పూర్తిగా కట్టుదిట్టం చేశారు. అక్కడి నుంచి స్వదేశాలకు పంపేస్తున్నట్టు చెప్పారు. విమానంలో వారిని కూర్చోబెట్టి కాళ్లు చేతులను గొలుసులతో కట్టేసి ఉంచారరు. స్వదేశంలో దిగే వరకు అలానే ఉంచారని మొదటి బ్యాచ్లో వచ్చిన భారతీయులు చెబుతున్నారు. ఇదంతా తప్పుడు ప్రచారమని కేంద్రం కొట్టిపారేస్తోంది. ఇప్పటికే సోషల్ మీడియాలో తిరుగుతున్న ఫొటోలను ఫేక్ అంటూ కొట్టిపారేసింది. బాధితులు మాత్రం తమను గొలుసులతో కట్టేసి తీసుకొచ్చారని మీడియాతో మాట్లాడుతూ చెబుతున్నారు. ఇప్పుడు ఇది రాజకీయ దుమారం రేపుతోంది. భారతీయుల పట్ల అమెరికా ఇంత అవమానకర రీతిలో ఉంటే కేంద్రం ఏం చేస్తోందని ప్రతిపక్షాలు ప్రశ్నిస్తున్నాయి.

# గురుకుల పాఠశాలలో విద్యార్థిని ఆత్మహత్య?



**మహబూబ్ నగర్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 6**

మహబూబ్ నగర్ జిల్లా బాలనగర్ మండల కేంద్రంలోని గురుకుల పాఠశాలలో ఈరోజు ఉదయం విద్యార్థిని ఆత్మహత్య చేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం కల్వకుర్తికి చెందిన ఆరాధ్య (16) బాలికల గురుకుల పాఠశాలలో పదో తరగతి చదువుతుంది, ఈరోజు ఉదయం 6:30 గంటల సమయంలో తరగతి గదిలోకి వెళ్లి ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. గమనించిన తోటి విద్యా ర్థులు ఉపాధ్యాయులకు సమాచారం ఇచ్చారు. వెంటనే స్కూల్కు వచ్చిన టీచర్లు హుటాహుటిన ఆసుపత్రికి తరలించగా.. అప్పటికే మృతిచెందిందని నిర్ధారించారు. విద్యార్థిని ఆత్మహత్యకు సంబంధిం చిన వివరాలు తెలియాల్సి ఉంది.

# వామపక్షాల ప్రత్యామ్నాయ బడ్జెట్ ప్రతిపాదనలకు సంపూర్ణ మద్దతు

**నివాస్ న్యూస్ ప్రతినిధి** న్యూఢిల్లీ బ్యూరో : కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్లో ప్రవేశ పెట్టిన బడ్జెట్కు వామపక్షాలు ప్రత్యమ్నాయ ప్రతిపాదనలు మాత్రమే ప్రజలకు ఉపయోగ పడతాయని ఎఐఎడబ్ల్యుయు ప్రధాన కార్యదర్శి బి. వెంకట్ అన్నారు. బిలినియర్లపై 4 శాతం పన్ను విధించడంతో వచ్చే ఆదాయాన్ని ఉత్పత్తి తరగతుల అభివృద్ధి కోసం ఖర్చు చేసే అవకాశం ఉందని అన్నారు. "మోడీ ప్రభుత్వం కంటే ముందు 30 వేల కోట్లు ఆస్తులు ఉన్న అదానీ ఇప్పుడు 12 లక్షల కోట్లకు ఎలా సంపాదించారు?, అలాగే అంబానీ, టాటా, బిర్లా లాంటి కార్పొరేట్లకు లక్షల కోట్లు వచ్చాయి. అవి శ్రామికుల సంపద కాబట్టి వారిపై పన్ను వసూలు చేసే సంక్షేమ పథకాలకు వినియోగించాలి" అని అన్నారు. "అలాగే ప్రజల కొనుగోలు శక్తిని పెంచే విధంగా కేంద్ర బడ్జెట్ లేదు. గ్రామాల్లో భూమిపై ఆధారపడే వారికి హక్కులు ఇవ్వకుండా కొనుగోలు ఎలా పెరుగుతుంది" అని అన్నారు. మాట్లలో గురజాడను గుర్తు చేసి చేతల్లో కార్పొరేట్లకు కొమ్ము కాసారని విమర్శించారు. ఫిబ్రవరి 14 నుండి 20 వరకు జరిగే నిరసన కార్యక్రమంలో వ్యవసాయ కార్మికులు, గ్రామీణ పేదలు పాల్గనాలని పిలుపు ఇచ్చారు.

# స్టోరీ పెద్దదే చదివే కొద్దీ విస్తూ పోయే నిజాలు ఆడ పిల్లల పాలిట వీళ్ళు యముడు లాంటి వాళ్ళు.న భయం న లజ్జ.లేదు వీళ్ళకి. ఒకడి టార్గెట్ 100.మరొకడి టార్గెట్ 300.మతి తప్పిన మదపిచ్చోళ్లు వామ్మో ..ఆడ పిల్లలు అంటే వీళ్ళకి ఆట బొమ్మలా.పోలీసుల విచారణ లో షాక్ కి గురి చేసే నిజాలు

హైదరాబాద్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 6

కామాతురాణాం నభయం నలజ్జ..

కామంతో కళ్లు మూసుకుపోయినవాడికి సిగ్గూ భయం రెండూ ఉండవు. మరి. సమాజం పట్ల బాధ్యత ఉంటుందని ఎలా అనుకుంటాం.

ఎందుకు ఆశిస్తాం?

అక్షరం ముక్క రానివాడైనా.. మాస్టర్స్ డిగ్రీ చదివినవాడైనా.. అందరిదీ అదే బాపతు.

ఎవ్వరికీ కనీస ఇంగితం లేదు. చట్టాలంటే భయం లేదు.

ప్రస్తుతానికి తెలుగురాష్ట్రాల్లో ఓ నలుగురు కామోన్మాదులపై ఇంట్రస్టింగ్ టాక్ నడుస్తోంది.

మతితప్పి, మదమెక్కిన కామ పిశాచుల స్వైరవిహారం సమాజంలో ఏ రేంజ్‌లో నడుస్తోందో తెలుస్తోంది.

వందమంది అమ్మాయిలే నా టార్గెట్ అంటాడొకడు.. ట్రిపుల్ సెంచరీ కొట్టాకే విశ్రమిస్తానంటాడు ఇంకొకడు.. అపరిచితుడి వేషం కట్టి నమ్మించి అమ్మాయిల మానప్రాణాల్ని పణంగా పెట్టి కోట్లు కొల్లగొడతాడు ఇంకొకడు.. వయసు మళ్లిన ముసలోళ్ల మీద కూడా అఘాయిత్యానికి పాల్పడతాడు మరొకడు. పశువుల్ని కూడా వదిలిపెట్టనంత క్రూరంగా ఘోరంగా మతి తప్పి మదపిచ్చి పట్టి.. ఊరుమీద పడే తోడేళ్ల కథలు ఎన్నంటే ఏం చెప్పగలం..? ఇలా ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో కామపిశాచులు రెచ్చిపోతున్నారు.

మాగ్గాల ముసుగుతన్ని.. ఆడపిల్లల పాలిట తోడేళ్లుగా మారుతున్న వైల్డ్ ఎనిమల్స్ మన సమాజంలో మన మధ్యనే మన చుట్టూనే యధేచ్ఛగా తిరుగుతున్నారు. ఒక్కటొక్కటిగా బైటికొస్తున్న క్రైమ్ కహానీలు.. వాటి మాటున నక్కి ఉండే కామాంధుల కథలు.. నైతికంగా మనమెక్కడున్నామో నిగ్గదీసి అడిగేస్తున్నాయి. ఇటీవల తెలుగురాష్ట్రాల్లో వెలుగుచూసిన కొన్ని నిక్కమైన ఉదంతాలు. సమాజాన్ని చీదపురుగులు ఎంత పట్టిపీడిస్తున్నాయో అర్థమౌతోంది.

బత్తుల ప్రభాకర్.. మోస్ట్‌వాంటెడ్ క్రిమినల్

బత్తుల ప్రభాకర్. మోస్ట్‌వాంటెడ్ క్రిమినల్ 80కి పైగా కేసులున్న ఘరానా దొంగ.. మూడేళ్ల నుంచి తప్పించుకు తిరుగుతూ.. ఎట్టకేలకు గచ్చిబౌలిలోని ఓ పబ్బులో దొరికాడు. పోలీసులపైనే ఫైరింగ్ చెయ్యబోయి.. అరెస్టయ్యాడు. రిమాండ్‌కు తరలించారు. అతగాడుండే రూమ్‌కి వెళ్లి వాడి క్రిమినల్ నేచర్ చూసి పోలీసులే షాకయ్యారు. నెలకు లక్ష రూపాయలు అద్దె ఇస్తూ.. ఖరీదైన ఇంట్లో లావిష్ లైఫ్ ఎంజాయ్ చేస్తున్న ప్రభాకర్‌కి సినీ ఫక్కీలో రెక్కీ నిర్వహించి సింగిల్‌గానే దొమ్మీలు, దోపిడీలు చేయడం హాబీ..

ఇంతేకాదు.. బత్తుల ప్రభాకర్ అనే ఈ నేరగాడికి ఇంకో మాయరోగం కూడా ఉంది. అతడి ఛాతీ మీదుండే టాటూల్ని డీకోడ్ చేస్తే.. విస్తుగొలిపే విషయాలు తెలిసొచ్చాయి. ముఖ్యంగా ఎడమవైపు ఆరేను గుర్తుతో కూడిన ఆ వన్‌డబుల్‌జీరో కథేంటి..? వందమంది అమ్మాయిల్ని ట్రాప్ చేసి ఎంజాయ్ చేయాలన్నది తన టార్గెటట. గుండెల మీద పచ్చబొట్టు పొడిపించుకుని మరీ టార్గెట్ పెట్టుకున్నాడంటే.. ఈ కామాంధుని మరికొ లీలామృతం ఏ పాటిదో అర్థమౌతోంది. ఇప్పటిదాకా ఎంతమంది ఆడపిల్లల జీవితాల్ని కబళించాడు.. వీడి రాడార్‌లో ఇంకెంతమంది అమ్మాయిలున్నారు అని పోలీసులు ఆరా తీస్తున్నారు.

మస్తాన్ సాయి.. వీడో కసాయి గాడు.

మస్తాన్ సాయి అనే ఇంకొకడి టార్గెట్టయితే అంతకుమించి. ఏకంగా 300 మంది అమ్మాయిల పరువుని బ్లూఫిలింస్‌లో దాచిపెట్టాడీ కసాయిగాడు. లావణ్య-రాజ్‌తరుణ్ లవ్వాయణంలో వెలుగుచూసిన ఇంట్రస్టింగ్ క్యారెక్టర్ పేరే మస్తాన్ సాయి. ఇంతవరకూ లావణ్య వైవాహిక జీవితంలో మాత్రమే తనదైన పాత్ర పోషించిన ఇతగాడి మీద లేటెస్ట్‌గా మరో కేసు నమోదైంది. ఆ కేసు డీటెయిల్స్ చూస్తే.. కళ్లు బైర్లు గమ్మతాయి.

వందలాది రెండొందలు కాదు.. ఏకంగా 300మంది అమ్మాయిల బతుకుల్ని బజారుకీడ్చిన శాల్తీ ఇది. ప్రేమ పేరుతో ఆడపిల్లల్ని ముగ్గులోకి దింపడం. పెళ్లి చేసుకుంటానని.. యూట్యూబ్‌లో అవకాశాలిస్తానని ఆశ పెట్టడం.. ఇదీ వీడి వెలగబెడుతున్న ప్రొఫెషన్. కొందరమ్మాయిల్ని శారీరకంగా వాడుకుని, డ్రగ్స్‌కి బానిసలుగా మార్చి.. వీడియోకాల్స్ ద్వారా అశ్లీల చేష్టలకు పాల్పడే సదరు వీడియోల్ని తన దగ్గర భద్రపర్చుకోవడం.ఇదే ఇతగాడి మేనరిజం

బాత్రూముల్లో, బెడ్‌రూముల్లో సైకెమెరాలతో రికార్డ్ చేసిన వీడియోల్ని హార్డ్‌డిస్క్‌లో దాచుకున్నాడు. తనతో సన్నిహితంగా మెలిగిన అమ్మాయిల వ్యక్తిగత రహస్యాలన్నీ వీడి మెమరీ కార్డుల్లో ఉండిపోయాయి. ఎవరైనా ఎదురుతిరిగి ప్రశ్నిస్తే వీడియోల్ని పబ్లిక్‌లో పెడతానని బ్లాక్‌మెయిల్‌కి దిగుతాడు. రాజ్‌తరుణ్ కేసులో ఆధారాల కోసం మస్తాన్ సాయి హార్డ్ డిస్క్ తీసుకున్న లావణ్యకు అందులో ఉన్న వీడియోల్ని చూశాక మైండ్ బ్లాకైంది. 300 మంది అమ్మాయిల వీడియోలున్న ఆ హార్డ్ డిస్క్ ఇప్పుడు నార్సింగి పోలీసుల హ్యాండోవర్‌లో ఉంది. మస్తాన్ సాయి ట్రాప్‌లో చిక్కిన ఆ 300 మంది అమ్మాయిలిప్పుడు బిక్కుబిక్కుమంటూ బతుకుతున్నారు.

పేరు దేవనాయక్. అపరిచితుడి క్యారెక్టర్..

పేరు దేవనాయక్. ఈ కథలో వీడిది అపరిచితుడి క్యారెక్టర్. ఒక అమాయక మహిళను స్నేహం పేరుతో నమ్మించి, న్యూడ్ వీడియోలు తీసి, బెదిరించి కోట్లు కొల్లగొట్టిన కేటుగాడు. హైదరాబాద్ అమ్మాయి.. నిడదవోలు అబ్బాయి. ఇదీ కథ పేరు. సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తూ విమెన్స్ హాస్టల్‌లో ఉంటున్న ఒకమ్మాయికి అనూష అనే మరొకమ్మాయి పరిచయమైంది. ఆమె ద్వారా పరిచయమైన మరొకడు దేవనాయక్. మాటామాటా కలిపి. ఎనీటైమ్ ఏదైనా అవసరమొస్తే చెప్పు.. ఆదుకుంటా అంటూ ఆపద్బాంధవుడిలా ఫోజు కొట్టేవాడు.ఆ తర్వాత ప్లాన్ ను అమలు చేసేవాడు

వన్ ఫైన్ మార్నింగ్ ఒక అగంతకుడి నుంచి ఫోన్ కాల్.. నీ న్యూడ్ ఫోటోలు




నా దగ్గరున్నాయని బెదిరింపు. అడిగినంత ఇవ్వకపోతే సోషల్ మీడియాలో పెడతానని బ్లాక్‌మెయిల్..! భీతావహురాలైన అమ్మాయి.. సాయం కోసం దేవనాయక్‌ను ఆశ్రయించింది. వాడి అంతు చూస్తా.. సెటిల్ చేస్తా అంటూ నమ్మబలికాడు దేవనాయక్. ఇదే అదనుగా.కొంత ఖర్చవుతుంది అంటూ ఆమె దగ్గరనుంచి డబ్బులు రాబట్టుకోసాగాడు. సెటిల్మెంట్ విషయంలో గొడవ జరిగిందని, దెబ్బలు తగిలాయని, ఆస్పత్రి ఖర్చులని చెప్పి మరికొంత డబ్బు తీసుకున్నాడు. తీరా ఆరా తీస్తే.ఫోన్ చేసి బెదిరించిన అగంతకుడినీ ఈ దేవాంతకుడని, అసలు సూత్రధారి ఈ అపరిచితుడేనని తెలిసి షాకయింది. కానీ.. అప్పటికే న్యూడ్‌ఫోటోల్ని చూపెట్టి.. 2 కోట్ల 53 లక్షలు లాగేసుకున్నాడు.

ఒక మహిళ అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని.. బ్లాక్‌మెయిల్‌కి పాల్పడి ఈ రేంజ్‌లో దగా చేసిన దేవనాయక్.. ఇప్పుడు పోలీసుల కస్టడీలో ఉన్నాడు. అతగాడి నుంచి కోటీ 81 లక్షలు రికవరైంది.

మానవ మృగం.. ఒంటరిగా ఉన్న వృద్ధురాళ్లే వీడి టార్గెట్

వీడి పేరు మంజు.. కేరాఫ్ గుంటూరు జిల్లా పెదనందిపాడు. మద్యానికి బానిసై ఒళ్లు కొవ్వెక్కి.. కళ్లనిండా కామక్రోధాలు నింపుకుని.. జులాయిగా తిరుగుతుంటాడు. ఒంటరిగా ఉన్న వృద్ధ మహిళలపై తెగబడి అత్యాచారం చేసి హతమారుస్తాడు. 2023లో 85 ఏళ్ళ వృద్ధురాలిపై అత్యాచారం చేస్తే.. ఆమె తీవ్ర గాయాలపాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతూ చనిపోయింది. గత ఏడాది మార్చిలో మరొక వృద్ధురాలిని కూడా ఇలాగే చేశాడు. ఈ కేసులో రిమాండ్ ఖైదిగా ఉన్న మంజు ఈ నెల 1న బెయిల్‌పై విడుదలయ్యాడు. వీడు జైలుకెళ్లొచ్చినా వాడిలోపలుండే మృగం అలాగే ఉంది.

పెదనందిపాడులో ఒక గుడిలో పనిచేసే రమణమ్మ అనే ముసలావిడ చనిపోయింది. ఆమె మెడపై తీవ్ర గాయాలుండడంతో అనుమానమొచ్చి పోలీసులు ఆరా తీశారు. ఆ ఇంటి సమీపంలోనే మంజు, అతని స్నేహితుడు సాంబ ఉండటంతో అనుమానం బలపడింది. స్థానికులిచ్చిన సమాచారం మేరకు ఫిర్యాదు రాసుకుని దర్యాప్తు చేస్తే.. రమణమ్మపై అత్యాచారం చేసింది మంజునే అని తేలింది. వాడి పేరు తలిస్తేనే వణుకుతోంది పెదనందిపాడు గ్రామం.

ఇలా కామ పిశాచులు పేట్రేగి పోవడం.. తెలుగు రాష్ట్రాల్ని కలవర పెడుతోంది. మతి తప్పిన.. మదమెక్కిన కామాంధులు ఎక్కడెక్కడ నక్కివున్నారో.. ఎప్పుడు ఎలా ఎవరి మీద తెగబడతారో అని బెదిరిపోవాల్సిన పరిస్థితి. ముఖ్యంగా అమ్మాయిల జీవితాలను నాశనం చేయడానికి టార్గెట్ పెట్టుకుని మరీ వేటాడుతున్న తోడేళ్ల గురించి జనంలో విస్తృతంగా చర్చ జరుగుతోంది.

సమాజంలో నేరాలు-ఘోరాలు ఎంత ముదిరిపోతున్నాయంటే.. మహిళపై అత్యాచారం చేసి హతమార్చారన్న వార్తల్ని ఇవాళారేపూ రెగ్యులర్‌గా వింటున్నాం. దానికి హత్యాచారం అని మనకు మనమే కొత్త పేరు పెట్టుకోవాల్సిన పరిస్థితి. ఢిల్లీ నిర్భయ నుంచి కోల్‌కతా ఆర్జీకర్ హాస్పిటల్ కేసు దాకా.. ఎన్నో చేదు జ్ఞాపకాలు.. అన్నీ అత్యంత క్రూరమైన నేరాలే. ఎక్కడో కాదు.. ఇక్కడ.. మన మధ్యనే యధేచ్ఛగా తిరుగుతున్న ఇటువంటి మానవమృగాల పట్ల అప్రమత్తంగా ఉండడం ఎలా? వీళ్లను బోనెక్కించడానికి మనకుండే చట్టాలు సరిపోతాయా..?

వందమంది అమ్మాయిల్ని ట్రాప్ చేయాలని కలలు గన్న బత్తుల ప్రభాకర్.. 300 మంది అమ్మాయిల న్యూడ్ వీడియోలతో వాళ్ల బతుకుల్ని శాసించబోయిన మస్తాన్ సాయి.. న్యూడ్‌వీడియోల పేరుతో బ్లాక్‌మెయిల్ చేసి సొమ్ములు వెనకేసుకున్న దేవనాయక్.. గంజాయి మత్తులో వృద్ధ మహిళపై పైశాచికత్వానికి పాల్పడే మంజు..! ప్రస్తుతానికి ఈ నలుగురూ శాంపిల్ పీస్‌లే. ఒకడు హైక్లాస్ ఐతే మరొకడు ఊర మాస్. క్రైమ్ నేచర్‌లో ఒక్కొక్కడిదీ ఒక్కో రేంజ్! లక్ష్యం మాత్రం ఒక్కటే.. మహిళల మాన ప్రాణాల్ని కబళించడం. చదువుకున్నవాళ్లూ, చదువుకోనివాళ్లూ అన్న తారతమ్యం లేదిక్కడ. అందరిలోనూ వేళ్లూనుకుపోయిన ఈ నేర ప్రవృత్తికి కారణమేంటి..?

పెళ్లిచేసుకుంటామని నమ్మించి శారీరకంగా వాడుకునే ఉదంతాల్లో ఛోటామోటా సెలబ్రిటీలే ఎక్కువగా ఉన్నారన్నది ఒక రిమార్క్. ఇప్పుడు మస్తాన్ సాయి చేతిలో అలా మోసపోయిన కేసే లావణ్యది. అది లవ్వా లేక లస్టా.. వాడు ఒలకబోసేది ప్రేమా లేక కామమా.. తెలుసుకునేలోగా జరగరానిదంతా జరిగిపోతుంది. కేటుగాడి చేతిలో మోసపోడానికి ఒక వస్తువుగా మారిపోతోంది సగటు అమ్మాయి. ప్రేమలో నిండా మునిగినప్పుడు.. ఫోటోలు-వీడియోలంటూ వెర్రిపనులకు సరెండరై ఆనక మోసపోవద్దన్నది సైకాలజిస్టుల సూచన. నేరానికి పాల్పడ్డవాడు కొద్దోగొప్పో పేరు-పరపతి ఉంటే లీగల్‌గా సేఫ్‌సైడ్‌లో ఉంటాడు. ఆ మేరకు ముందే ప్లాన్ చేసుకుంటాడు. ఒకవేళ అరెస్టయినా ఈజీగానే స్టేషన్ బెయిల్ తెచ్చుకుంటాడు. ఏతావాతా దగా పడేది మాత్రం అమాయకపు అమ్మాయిలే.

# 18 వైద్య కళాశాలలకు యూజీసీ షోకాజ్ నోటీసులు..

నివాస్ న్యూస్ ప్రతినిధి

హైదరాబాద్ : యాంటీ ర్యాగింగ్ నిబంధనలను పాటించలేదనే ఆరోపణలతో దేశ వ్యాప్తంగా 18 వైద్య కళాశాలలకు యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ గురువారం షోకాజ్ నోటీసులు జారీ చేసినట్టు అధికారులు తెలిపారు. వీటిలో ఢిల్లీ, తమిళనాడు, అసోం, పుదుచ్చేరిలలో రెండు చొప్పున కాలేజీలు ఉండగా, ఆంధ్రప్రదేశ్, బిహార్‌లలో మూడు, మధ్యప్రదేశ్, తెలంగాణ, పశ్చిమ బెంగాల్, ఉత్తరప్రదేశ్‌లలో ఒక్కొక్కటి ఉన్నాయి. ర్యాగింగ్‌ని అరికట్టడానికి 2009 యాంటీ ర్యాగింగ్ రూల్స్‌లో నిర్దేశించిన తప్పనిసరి అవసరాలను ఈ కళాశాలలు పాటించలేదని వెల్లడించారు. యాంటీ ర్యాగింగ్ నిబంధనల ప్రకారం విద్యార్థులకు సూచనలివ్వడంలో ఈ కళాశాలలు విఫలమయ్యాయని యూజీసీ కార్యదర్శి మనీష్ జోషి తెలిపారు. యాంటీ ర్యాగింగ్ రూల్స్ 2009 ప్రకారం.. విద్యార్థి, వారి తల్లిదండ్రులు కళాశాలలో అడ్మిషన్ తీసుకునే సమయంలో, ప్రతి విద్యా సంవత్సరం ప్రారంభంలో ర్యాగింగ్ నిరోధక ఒప్పందాన్ని సమర్పించాలని స్పష్టం చేశారు. కానీ ఈ విద్యా సంస్థలు పాటించలేదని తెలిపారు. దీని వల్ల విద్యార్థుల భద్రత ప్రమాదంలో పడే అవకాశం ఉందన్నారు. అందుకే నోటీసులు జారీ చేశామని స్పష్టం చేశారు. నోటీసు అందిన తేదీ నుంచి ఏడు




రోజుల్లోపు కళాశాలలను ఈ లోపానికి గల కారణలపై లిఖిత పూర్వక వివరణ ఇవ్వాలని ఆదేశించారు. నిర్ణీత గడువులోపు సంతృప్తికరమైన వివరణ ఇవ్వడంతో మెడికల్ కాలేజీలు విఫలమైతే యాంటీ ర్యాగింగ్ రూల్స్ 2009 ప్రకారం ఆయ కళాశాలపై జరిమానాలతో పాటు ఇతర చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలి

నివాస్ న్యూస్ ప్రతినిధి చౌటుప్పల్ రూరల్: కార్మిక వ్యతిరేక రైతాంగ వ్యతిరేక విధానాలను కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్నటువంటి ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎండి పాషా చిన్న కొందూరు చౌరస్తా వద్ద ప్రజాసంఘాల ఆధ్వర్యంలో గురువారం ధర్నా నిర్వహించారు.కార్మికుల 8 గంటల పని దినాన్ని బ్రిటిష్ లా కాలం నుంచి అమలవుతున్నాయి. బిజెపి ప్రభుత్వము 12 గంటల పని విధానాన్ని అమలు చేయడంలో తహతహలాడుతున్నది అని అన్నారు. స్వాతంత్రం రాకముందు సాధించుకున్నటువంటి 29 కార్మిక చట్టాలను నాలుగు కోట్లుగా విభజించి కార్మిక చట్టాలను నీరుగార్చే విధంగా కేంద్ర ప్రభుత్వం చేసినటువంటి కుట్రలను కార్యంక వర్గం తిప్పికొట్టాలని పాషా పిలుపునిచ్చారు. రైతాంగాన్ని నీరుగారిచేటువంటి నల్ల చట్టాలను అదేవిధంగా విద్యుత్ చట్టాన్ని తీసుకొస్తా అనేటువంటి దృపదంతో కేంద్ర ప్రభుత్వం ఊగిసలాటటువంటి సందర్భంలో రైతాంగం ఢిల్లీ నడిబొడ్డున జంతర్ మంతర్ వద్ద నిరసనలు అదేవిధంగా ఒక సంవత్సరం పాటు సమరశీల పోరాటాలు నిర్వహించారు 767 మంది ఆ యొక్క పోరాటంలో అమరులు కావడం జరిగింది.

# మొదటి భర్తతో విడాకులు తీసుకోకున్నారెండో భర్త నుంచి భరణానికి భార్య అర్హురాలేసుప్రీంకోర్టు

హైదరాబాద్ నివాస్ న్యూస్

ఫిబ్రవరి 6 తెలంగాణ హైకోర్టు తీర్పును సుప్రీంకోర్టులో సవాలు చేసిన పిటిషనర్ ఆమెకు అనుకూలంగా తీర్పు చెప్పిన సుప్రీంకోర్టు సెక్షన్ 125 క్రిమినల్ ప్రొసీజర్ ప్రకారం భరణానికి ఆమె అర్హురాలేనన్న కోర్టు మొదటి భర్తతో చట్టబద్ధంగా విడాకులు తీసుకోకున్నా రెండో భర్త నుంచి భరణం కోరే హక్కు భార్యకు ఉంటుందని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. మొదటి భర్త నుంచి విడాకులు తీసుకోనందున రెండో భర్త నుంచి భరణం కోరే హక్కు ఆమెకు ఉండదంటూ తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పును పిటిషనర్ సుప్రీంకోర్టులో సవాలు చేశారు. విచారించిన సర్వోన్నత



న్యాయస్థానం ఆమెకు అనుకూలంగా తీర్పు చెప్పింది. మొదటి భర్త నుంచి విడాకులు తీసుకోకుండా వేరుగా ఉంటూ, రెండో వివాహం చేసుకున్న భర్త నుంచి సెక్షన్ 125 క్రిమినల్ ప్రొసీజర్ ప్రకారం పరిహారాన్ని పొందవచ్చని సుప్రీంకోర్టు పేర్కొంది. భరణం అనేది భార్య పొందే ప్రయోజనం కాదని, భర్త నైతికపరమైన, చట్టపరమైన విధి అని స్పష్టం చేసింది.

# గ్రామీణాభివృద్ధి శాఖలోని నియామకాలపై స్పష్టతనివ్వాలి

నివాస్ న్యూస్ ప్రతినిధి

పాల్వంచ : కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ క్రింద స్థాపించబడినట్లు చెబుతున్న నేషనల్ రూరల్ డెవలప్ మెంట్ అండ్ రీక్రియేషన్ మిషన్ (ఎన్.అర్.డి.ఆర్.ఎం) అనే సంస్థ పరిధిలో ఉమ్మడి రాష్ట్రాల్లో నియామకాలు చేపడుతున్నట్లు వచ్చిన ఉద్యోగ ప్రకటనలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పష్టతనివ్వాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మైనారిటీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎండి.యాకూబ్ పాషా గురువారం ఒక ప్రకటనలో కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత రెండు రోజుల నుండి పలు దినపత్రికలలో ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాలలోని పలు విభాగాల్లో 13,762 ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకోవాలని ఉద్యోగ ప్రకటనలు రావడంతో స్పందించిన నిరుద్యోగులు ఈ ఉద్యోగాలకు ఆన్లైన్ చేసుకోవటానికి ఒకపక్క సిద్ధమవ్వగా, మరో పక్క ఈ ఉద్యోగ నియామక నోటిఫికేషన్ ఫేక్ అని పలు పత్రికా సంస్థల ద్వారా సోషల్ మీడియా వేదికగా ప్రకటనలు వస్తున్నాయని, ఈ నియామకాల పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విచారణ చేసి స్పష్టతనిచ్చి, నిరుద్యోగులకు ఉన్న అనుమానాలను నివృత్తి చేయాలని, లేని యెడల రాష్ట్రంలోని నిరుద్యోగుల



వివరాలు సైబర్ నేరగాళ్ళ పరిధిలోకి వెళ్ళే ప్రమాదముందని హెచ్చరించారు.

# నెలాఖరు లోగా మున్సిపాల్టీకి తుది రూపు కమీషనర్ కే.సుజాత

నివాస్ న్యూస్ ప్రతినిధి

అశ్వారావుపేట : ఈ నెలాఖరు లోగా అశ్వారావుపేట మున్సిపాల్టీ కీ పరిపాలన,భౌగోళికంగా తుది రూపు సంతరించుకోనుంది అని కమీషనర్ కే.సుజాత గురువారం నవతెలంగాణ కు తెలిపారు. ఇప్పటికే మూడు పంచాయితీలకు చెందిన గణాంకాలు, గత కాలం ఆర్ధిక లావాదేవీలకు చెందిన నివేదికలు,స్థిర చరాస్తుల వివరాలను సేకరించడం జరిగిందని అన్నారు. ప్రస్తుతం ఈ పంచాయితీ పరిధిలో పనిచేస్తున్న కార్యదర్శులు, కార్యనిర్వాహణ సిబ్బంది,పారిశుధ్య కార్మికుల వివరాలతో కూడిన సమాచార నివేదికను మున్సిపల్ శాఖకు పంపుతాం అని అన్నారు. ఉన్నతాధికారుల ఆదేశానుసారం సిబ్బందికి విధులు కేటాయిస్తామని అన్నారు. త్వరలో



మున్సిపాలిటీ భౌగోళిక పటం రూపొందించి, వార్డుల విభజన చేపట్టి ఓట్లు కేటాయించి నమూనా ప్రకటించి అభ్యంతరాలను స్వీకరిస్తామని తెలిపారు. వారివెంట పీఏ చావా రవి ఉన్నారు.

# కీలక నిర్ణయం తీసుకున్న తెలంగాణ ఇంటర్ బోర్డు

నివాస్ న్యూస్ ప్రతినిధి

హైదరాబాద్ : తెలంగాణలో ఇంటర్ పరీక్షల హడావుడి ప్రారంభమయింది. ప్రాక్టికల్ ఎగ్జామ్స్ మొదలయ్యాయి. ఈ నేపథ్యంలో ఇంటర్ బోర్డు కీలక నిర్ణయం తీసుకుంది. ఎగ్జామ్ సెంటర్లలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని ఆదేశించింది. పరీక్షల నిర్వహణలో ఎలాంటి అవకతవకలు జరగకుండా ఉండేందుకు ఈ నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగా ప్రాక్టికల్స్ జరుగుతున్న సెంటర్లలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. 417 కాలేజీల్లో అద్దెకు సీసీ కెమెరాలు తీసుకున్నారు. కొన్ని కార్పొరేట్ కాలేజీల్లో ఇప్పటికే కెమెరాలు ఉన్నాయి. సీసీ కెమెరాల ఏర్పాటును వ్యతిరేకిస్తున్న కాలేజీలకు పరీక్ష కేంద్రాలు ఇవ్వడం లేదు. 90 శాతం సెంటర్లలో




సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామని ఇంటర్ బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య తెలిపారు. ఎగ్జామ్ సెంటర్లను కమాండ్ కంట్రోల్ సెంటర్ కు అనుసంధానం చేస్తున్నామని చెప్పారు. థియరీ ఎగ్జామ్స్ లో కూడా సీసీ కెమెరాలు ఉంటాయని తెలిపారు. థియరీ ఎగ్జామ్స్ సమయంలో పేపర్ ఓపెన్ చేసే రూమ్ లో, సెంటర్ ఎంట్రన్స్ లో, కారిడార్ లో, గ్రౌండ్ లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తామని వెల్లడించారు.

# ద్విచక్ర వాహనంపై నుంచి పడి వ్యక్తి మృత్యువాత

రాయపోల్ : నివాస్ న్యూస్ ప్రతినిధి అకస్మాత్తుగా ద్విచక్ర వాహనం బ్రేక్ వేయడంతో వాహనం అదుపుతప్పి వాహనంపై కింద పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన తిమ్మక్ పల్లి గ్రామ శివారులో గురువారం చోటుచేసుకుంది. రాయపోల్ పోలీసుల కథను ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన పంగ మహేష్ (32) వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తుంటారు. ప్రతిరోజులాగే గురువారం వ్యవసాయ పనుల నిమిత్తం వ్యవసాయ పొలం వద్దకు వెళ్లి తిరిగి వచ్చే క్రమంలో తిమ్మక్ పల్లి గ్రామ శివారులో ద్విచక్ర వాహనం అకస్మాత్తుగా బ్రేక్ వేయడంతో వాహనం అదుపుతప్పి ద్విచక్ర వాహనంపై కిందపడ్డాడు. తలకు గాయాలయ్యాయి.



# ఆట.. ఆ ఊరినే మార్చేసింది!

ఒకప్పుడు మద్యం ఏరులైపారిన గ్రామం అది. కుటుంబాలకి కుటుంబాలు మద్యం తయారు చేయడమే వృత్తిగా పెట్టుకున్నాయి. మద్యానికి తోడు ఊరంతా జూదం ఆడడమే ఆదాయ మార్గంగా చేసుకున్నాయి. ఇదంతా 1970ల నాటి మాట. ఇప్పుడు ఆ ఊరు.. 'చదరంగ గ్రామం'గా పేరు గడించింది. కేరళ మరొట్టిచల్ గ్రామం భారతదేశంలోనే అత్యధిక మంది చదరంగ క్రీడాకారులు ఉన్న గ్రామంగా వినుతికెక్కింది. ఈ మార్పు ఎలా వచ్చింది? గ్రామస్తులు ఏమంటున్నారు?

గ్రామ నడిబొడ్డున ఉన్న ఓ టీ షాపు, జనాలతో బాగా రద్దీగా ఉంది. అక్కడ ఓ టేబుల్ చుట్టూ జనం గుమిగూడి ఉన్నారు. టేబుల్‌కి ఒక వైపు పదిహేనేళ్ల గౌరీశంకర్ జయరాజ్ కళ్లకి గంతలు కట్టుకుని చదరంగం ఆడుతున్నాడు. ప్రత్యర్థి, తాత వయసున్న బేబీ జాన్ వేస్తున్న ఎత్తులకు పైఎత్తులు వేస్తూ చాలా చురుకుగా పావులు కదుపుతున్నాడు. జయరాజ్‌కి గైడెన్స్ ఇస్తూ ఆ గుంపులో ఓ రిఫరీ కూడా అక్కడ ఉన్నాడు. 40 నిమిషాల సేపు ఉత్కంఠభరితంగా సాగిన ఆటని టీ కొట్టుకు వచ్చినవారంతా తదేకంగా చూస్తూ ఉండిపోయారు. ఫోన్లు, వాలెట్లు, సగం తాగిన టీ కప్పులు, ఖాళీగా ఉన్న టేబుళ్లతో టీ కొట్టు మిగిలిన భాగం ఉంది. జయరాజ్ ఆటలో నెగ్గిన తరువాత, బేబీ జాన్ తనని ఎంతగానో మెచ్చుకున్నాడు. 'భారత్ గర్వించే కొత్త చెస్ ఆటగాడు మా జయరాజ్' అని గర్వంగా చెప్పాడు.

ఆరువేల పైచిలుకు జనాభా ఉన్న ఈ గ్రామం, త్రిసూర్ జిల్లాలో ఉంది. 2000 సంవత్సరంలో మరొట్టిచల్ గ్రామం 'ఇండియాస్ చెస్ విలేజ్‌గా' పిలవబడింది. ప్రతి కుటుంబంలో ఓ చదరంగ క్రీడాకారుడు ఉండడం, బస్‌స్టాపులు, కూరగాయల షాపులు, బహిరంగ ప్రదేశాలు, క్రీడామైదానాలు ఎక్కడ చూసినా చెస్‌బోర్డులపై ఆటలాడుతున్నవారే కనిపించేవారు. 4500 మంది అంటే గ్రామ జనాభాలో 75 శాతం మంది ప్రజలు చదరంగంలో నైపుణ్యం సాధించార'ని జాన్ తన గ్రామవిశేషాలు చెబుతున్నారు.

జయరాజ్ ప్రస్తుతం ఇండియాలో చదరంగ క్రీడలో టాప్ 600 మంది ఆటగాళ్లల్లో ఒకడిగా ఉన్నాడు. ప్రపంచ చెస్ ఫెడరేషన్ (ఎఫ్‌ఐడిఇ), త్వరలో జయరాజ్ ప్రపంచ క్రీడాకారుడిగా ఎదగాలని ఆకాంక్షిస్తోంది. ఎఫ్‌ఐడిఇ ర్యాంకింగ్‌లో 2012ని సొంతం చేసుకున్న జయరాజ్, విశ్వనాథ్ ఆనంద్, దొమ్మరాజులా గ్రాండ్‌మాస్టార్ కావాలని కలలుకంటున్నాడు. ఈ ఖ్యాతి ఒకప్పుడు ఆ గ్రామంపై అలుముకున్న అపఖ్యాతిని మాయం చేస్తుందని గ్రామస్తులు బలంగా నమ్ముతున్నారు.

40 ఏళ్ల క్రితం ఎలా ఉందంటే

1970ల్లో ఈ గ్రామంలోని ఓ మూడు కుటుంబాలు వ్యక్తిగత వినియోగం కోసం మద్యం తయారు చేసేవి. 80ల నాటికి గ్రామం మొత్తం అక్రమ మద్యం ఉత్పత్తికి కేంద్రంగా మారిపోయింది. 'మద్యం సేవించడం, రాత్రిపగలు ఇష్టానుసారం అమ్మడం' ఉండేదని జయరాజ్ మనర్మై అనే గ్రామస్తుడు నాటి రోజులను గుర్తుచేసుకున్నాడు. 'గ్రామంలో క్రమంగా వ్యవసాయం తగ్గుముఖం పట్టింది. పశు సంరక్షణ కూడా నాశనమైంది. అలాంటి పరిస్థితుల్లో ఆదాయం కోసం మద్యం విక్రయించే ఇళ్లల్లో జూదం ఆడడం మొదలుపెట్టారు. బుకీలు ఆడించేంతగా గ్రామంలో జూదశాలలు ఉండేవి. రానురాను గ్రామంలో పేదరికం పెరిగిపోయింది. పిల్లలు తొడుక్కునేందుకు బట్టలు కూడా ఉండేవి కావు. అప్పుడు మా గ్రామాన్ని ఏదో మహమ్మారి పీడిస్తున్నట్లు ఉండేది' అని మరో గ్రామస్తుడు ఆ భయానక పరిస్థితులను మన కళ్లముందుంచాడు.

అతనొచ్చాడు : 1980ల చివర్లో గ్రామానికి చరలియిల్ ఉన్నికృష్ణన్ వచ్చాడు. అతను ఈ గ్రామస్తుడే. యువకుడిగా ఉన్నప్పుడు ప్రజా ఉద్యమాలకు ఆకర్షితమై ఉద్యమబాట పట్టాడు. కొంతకాలానికి తన 30వ పడిలో జనజీవన స్రవంతిలో కలవాలని గ్రామానికి తిరిగివచ్చాడు. గ్రామం నడిబొడ్డున టీ కొట్టు తెరిచాడు. అప్పటికే గ్రామంలో



మద్య ప్రభావం ప్రబలంగా ఉంది. ఆ పరిస్థితిని ప్రత్యక్షంగా చూసిన ఉన్నికృష్ణన్ చాలా కలవరపడ్డాడు. 'ఆ రోజులు మా గ్రామానికి చీకటి రోజులు' అంటూ గ్రామం బాగు కోసం ఏయే పరిస్థితులు ఎదుర్కొన్నాడో చెబుతున్నాడు.

'నా చిన్ననాటి స్నేహితులను ఓ సమూహంగా ఏర్పాటు చేశాను. మేమంతా మద్యం తయారుచేస్తున్న కుటుంబాల్లోని భార్యలు, తల్లులతో సమావేశాలు ఏర్పాటుచేశాం. ముందు వారిలో చైతన్యం తీసుకువచ్చాం. ఆ మహిళల సాయంతో తిరుగుబాట్లు చేయించాం. మద్యం దుకాణాలు కొల్లగొట్టాం. అప్పుడు మాపై దాడులు కూడా జరిగేవి. కానీ మేము వెనక్కితగ్గలేదు. ఇతర గ్రామాల నుండి మద్దతు పొందాం. మా బలం పెరిగింది. క్రమంగా మరొట్టిచల్‌లో మద్యం విక్రయాలు తగ్గుముఖం పట్టాయి' అని గ్రామాభివృద్ధికి ప్రజలను ఎలా ఐక్యం చేశారో ఉన్నికృష్ణన్ వివరించారు.

చెస్ వైపు అడుగులు..


కొల్లగొట్టిన మద్యం దుకాణాల్లో ఉన్న విక్రేతలు, జూదరులు, మద్యపానం చేసేవారినే ఉన్నికృష్ణన్ చెస్ క్రీడాకారులుగా తయారుచేయడం మొదలుపెట్టారు. ఇద్దరిద్దరినీ వేరు చేసి వారి ముందు చెస్ బోర్డు పెట్టేవారు. 'అలా చేయడం వల్ల మద్యానికి అలవాటు పడ్డ వారంతా క్రమంగా చెస్ వైపు విపరీతంగా ఆకర్షితమయ్యారు' అని జాన్ చెబుతున్నారు. చుట్టుపక్కల గ్రామాల నుంచి నిధులు సేకరించి, గ్రామంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు చెస్ టోర్నమెంటులు నిర్వహించడంలో జాన్ మెచ్చుకోదగ్గ కృషి చేశారు.

'ఈ చెస్ బోర్డు మా గ్రామ రూపురేఖలనే మార్చేసింది. ప్రశాంత వాతావరణం తీసుకొచ్చింది' అని గర్వంగా చెబుతున్న జాన్, 'ఇక్కడ ఉన్నికృష్ణన్ టీ ఒక్కటే ఇవ్వడు, గ్రామస్తుల భవిష్యత్తుకు బంగారు బాట వేస్తాడు. ముందు అతను గ్రామాన్ని మద్యరహితంగా తయారుచేశాడు. తరువాత చెస్ క్రీడలో మేటిగా నిలిపాడు' అని స్నేహితుని గురించి గర్వంగా చెబుతున్నాడు.

గ్రామస్తులు ఏమంటున్నారు?

'మాకు చెస్ తెలియక ముందు, విపరీతంగా మద్యం సేవించడం వల్ల చాలామంది నీరసంగా ఉండేవాళ్లం. దేనిపై ఏకాగ్రత ఉండేది కాదు. చెస్ మాకు కొత్త ఉత్సాహాన్ని ఇచ్చింది' అని ఒకప్పుడు తాగుడుకు బానిసైన ఫ్రాన్సిస్ అంటున్నాడు. ఉన్నికృష్ణన్ టీ కొట్టులో జయరాజ్, జాన్ ఆడుతున్న ఆటను చూస్తున్న గుంపులో అతడు కూడా ఉన్నాడు. ఉన్నికృష్ణన్ తన ఉన్నత లక్ష్యం గురించి ఏం చెప్పాడంటే, 'మా గ్రామం నుంచి 1000 మంది గ్రాండ్ మాస్టార్లు రావాలని లక్ష్యం పెట్టుకున్నాను. 2016లో యూనివర్శల్ ఆసియన్ రికార్డుల్లో మా గ్రామం పేరు మార్మోగిపోయింది. వివిధ పోటీల్లో పాల్గొంటున్న వెయ్యి మంది చెస్ క్రీడాకారులు ఉన్న గ్రామంగా మరొట్టిచల్‌కి గుర్తింపు వచ్చింది' అంటున్న 67 ఏళ్ల ఉన్నికృష్ణన్‌ని గ్రామస్తులంతా 'మా రాజు, మా సంరక్షకుడు' అని పిలుచుకుంటారు.

# ఇక పనామా కాలువలో ప్రయాణానికి చార్జీల్లేవు



నివాస్ న్యూస్ ప్రతినిధి

వాషింగ్టన్ : అధ్యక్షుడు ట్రంప్ తీసుకువచ్చిన ఒత్తిడి నేపథ్యంలో పనామా కాలువ గుండా అమెరికా నౌకలు ఇక చార్జీలు లేకుండా ప్రయాణించవచ్చని ప్రభుత్వం బుధవారం తెలిపింది. ఇకపై ఎలాంటి ఛార్జీలు లేకుండా అమెరికా ఓడలు కాలవ గుండా ప్రయాణించవచ్చని, తద్వారా ఏడాదిలో లక్షలాది డాలర్లు ఆదా చేయవచ్చని అమెరికా విదేశాంగ శాఖ పేర్కొంది. ఈ మేరకుఎక్స్‌లో పోస్టు పెట్టింది. ఆదివారం తాను జరిపిన చర్చల సందర్భంగా పనామా రాయితీలు ఇవ్వడానికి అంగీకరించిందని విదేశాంగ మంత్రి మార్కో రూబియో చెప్పారు. అయితే ఈ ప్రకటనను పనామా కాలవ అధికార యంత్రాంగం తిరస్కరించింది. ఎలాంటి ఒప్పందం కుదరలేదని స్పష్టం చేసింది. అట్లాంటిక్, పసిఫిక్ మహా సముద్రాలను కలిపే ఈ కీలమైన కాలువను నిర్వహించే పనామా కెనాల్ అథారిటీ ఈ మేరకు ఒక ప్రకటన జారీ చేసింది. కాలువ గుండా వెళ్ళే ఓడలకు టోల్స్, ఇతర ఫీజులు వసూలు చేసే అధికారం ఈ యంత్రాంగానికి వుంది. ట్రంప్ సర్కార్‌కుఫీజుల విషయంలో తామెలాంటి సద్దుబాట్లు చేయలేదని స్పష్టం చేసింది. అమెరికా అధికారులతో చర్చలు జరపడానికి సిద్ధంగా వున్నామని తెలిపింది. కీలకమైన ఈ జల మార్గాన్ని పరిరక్షించే స్థానంలో వున్న అమెరికా నుండి ఇలా ఫీజులు వసూలు చేయడం సరైన చర్య కాదని పనామా అథారిటీకి స్పష్టం చేసినట్లు రూబియో తెలిపారు. శుక్రవారం కాలవపై కొత్తగా చర్చలు జరపడానికి ఇరు పక్షాలు సిద్ధంగా వున్నాయి. గత నవంబరులో అధ్యక్షుడిగా ఎన్నికైనప్పటి నుండి బల ప్రయోగంతోనైనా కాలువను స్వాధీనం చేసుకునే అవకాశం వుందని ట్రంప్ చెబుతూ వస్తున్నారు. ఈ కాలువ గుండా 40శాతం అమెరికన్ కంటెయినర్లు ప్రయాణిస్తాయి.

## కాల్పుల విరమణ ఒపందం నేపథ్యంలో గాజాలోకి 10వేలకుపైగా సహాయ ట్రక్కులు

జెనీవా : గాజాలో జనవరి 19నుండి కాల్పుల విరమణ ఒప్పందంలో అమల్లోకి వచ్చినప్పటి నుండి ఇప్పటివరకు 10వేలకుపైగా సహాయ ట్రక్కులు గాజాకు చేరుకున్నాయని ఐక్యరాజ్య సమితి మానవతా సహాయ చీఫ్ టామ్ ఫ్లెచర్ గురువారం తెలిపారు. కేవలం రెండు వారాల్లోనే ఈ ట్రక్కులను పంపినట్లు ఆయన ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. సాయం తీసుకెళుతున్న కాన్వారుతో పాటు తాను కూడా ఉత్తర గాజాకు వెళ్ళినట్లు ఆయన తెలిపారు. కీలకమైన, ప్రాణాధార మందులు, ఆహారం, శిబిరాలను ఈ ట్రక్కుల్లో పంపడాన్ని సాధ్యం చేసిన అనేకమందికి ఈ సందర్భంగా కృతజ్ఞతలని ఆయన పేర్కొన్నారు. కాల్పుల విరమణ ఒప్పందం రెండో దశపై చర్చలు జరపడానికి ఇజ్రాయిల్, హమాస్ సన్నద్ధమవుతును వేళ ఈ వ్యాఖ్యలు వెలువడ్డాయి. గత 15మాసాలుగా సాగిన ఈ దాడుల్లో గాజాలో 47,518మంది మరణించారు. లక్షకుపైగా క్షతగాత్రులయ్యారు.


# జాన్వీకపూర్ కి మళ్లీ షాక్ ఇచ్చిన యూనిట్!



ఆ సినిమా విడుదల వాయిదాతో జాన్వీ కపూర్ ఇబ్బంది పడుతోందా? కొత్త ఏడాది ఆరంభంలోనే అమ్మడికి ఇక్కట్లు తప్పడం లేదా? అంటే సన్నివేశం అలాగే కనిపిస్తోంది ఆ సినిమా విడుదల వాయిదాతో జాన్వీ కపూర్ ఇబ్బంది పడుతోందా? కొత్త ఏడాది ఆరంభంలోనే అమ్మడికి ఇక్కట్లు తప్పడం లేదా? అంటే సన్నివేశం అలాగే కనిపిస్తోంది. ప్రస్తుతం జాన్వీ కపూర్ లో బాలీవుడ్ లో 'పరమ్ సుందరి', 'సన్నీ సంస్కారీకి తులసీ కుమారీ'లో నటిస్తోంది. వీటితో పాటు తెలుగులో రామ్ చరణ్ హీరోగా నటిస్తోన్న 16వ చిత్రంలోనూ నటిస్తోంది. అయితే ఏప్రిల్ లో రిలీజ్ కావాల్సిన 'సన్నీ సంస్కారి కీ తులసి కుమారీ' మరోసారి వాయిదా పడింది. అనుకున్న టైమ్ లో షూటింగ్ పూర్తి కాకపోవడంతో వాయిదా వేసారు. ఈ సినిమా ఇంకా 25 రోజులు షూటింగ్ పూర్తి చేయాల్సి ఉంది. దీంతో ఈ సినిమా ఎప్పుడు షూటింగ్ పూర్తవుతుంది? ఎప్పుడు రిలీజ్ అవుతుంది? అన్న దానిపై మరోసారి నీలి నీడలు కమ్ముకున్నాయి. అయితే ఈ సినిమా ఇలా వాయిదా పడటం కారణంగా జాన్వీ కి ఇతర సినిమాలతో డేట్లు క్లాష్ అవుతున్నాయట. ముఖ్యంగా రామ్ చరణ్ తో నటిస్తోన్న సినిమా షూటింగ్ కి అంతరాయం ఏర్పడుతుందట. జాన్వీ కపూర్ 25 రోజుల్లో 15 రోజుల పాటు కంటున్యూగా షూటింగ్ కి హాజరవ్వాల్సి ఉందట. అయితే చరణ్ సినిమాకి కేటాయించిన డేట్లలోనే ఈ 15 రోజులు కూడా క్లాష్ కి వస్తున్నాయట. దీంతో జాన్వీ కపూర్ కి ఏం చేయాలో అర్దం కాని సందిగ్దంలో పడిందంటున్నారు. ఒకే సమయంలో ముంబై టూ హైదరాబాద్ తిరగడం సాధ్యం పడదు. రెండు సినిమాల షూటింగ్ ఒకే చోట అయితే ఇబ్బంది ఉండదు 'సన్నీ సంస్కారీ కి తులసీ కుమారి' షూటింగ్ లను ఇప్పటివరకూ అలాగే బ్యాలెన్స్ చేసుకుంటూ వచ్చింది. కానీ రామ్ చరణ్ సినిమా షూటింగ్ హైదరాబాద్ లో జరుగుతుంది కాబట్టి వీలు పడదు. ఈ నేపథ్యంలో డేట్లు క్లాష్ అవ్వకుండా చరణ్ మేకర్స్ నో, హిందీ సినిమా వాళ్లనే సర్దుబాటు చేయమని అడగాల్సిన పరిస్థితి. డిలే కారణంగా వాయిదా వేసారు కాబట్టి ఈ విషయంలో బాలీవుడ్ మేకర్సే వెనక్కి తగ్గాల్సి ఉంటుంది. ఇప్పటికే చరణ్ సినిమాకి సంబంధించి జాన్వీ షెడ్యూల్ ఫిక్స్ అయింది.

# టెంపర్ బ్యూటీ మరణ వార్తలు.. అసలు మ్యాటర్ ఇదే!

నోరా ఫతేహి గురించి తెలుసుకునేందుకు చాలా మంది ఆమెను సోషల్ మీడియా ద్వారా పలకరించారు. పుట్టిన రోజు వేడుకల్లో భాగంగా బంగీ జంపింగ్ చేసేందుకు ప్రయత్నించిన నోరా ఫతేహి ప్రమాదవశాత్తు మరణించింది అంటూ సోషల్ మీడియాలో పుకార్లు వచ్చాయి. అందుకు సంబంధించిన ఒక వీడియో సైతం సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. అడవిలో చేసిన ఆ జంపింగ్ సమయంలో ప్రమాదం జరిగి మహిళ కింద పడ్డట్టుగా వీడియోలో ఉంది. ఆ వీడియోలో ఉన్న వ్యక్తి నోరా ఫతేహి అన్నట్లు అనిపిస్తుంది. దాంతో ఆమె ఫ్యాన్స్‌తో పాటు నెటిజన్స్ అంతా షాక్ అయ్యారు. నోరా ఫతేహి గురించి తెలుసుకునేందుకు చాలా మంది ఆమెను సోషల్ మీడియా ద్వారా పలకరించారు దుల్లగొడుతున్నాం ప్రమాదం జరిగినట్లు చూపించిన వీడియో మార్ఫింగ్ అయ్యి ఉంటుందని మొదటి నుంచి కొందరు అంటున్నా, అలా చేయాల్సిన అవసరం ఎవరికి ఉందని కొందరు ఆందోళన వ్యక్తం చేశారు. మొత్తంగా ఎన్టీఆర్ టెంపర్ సినిమాలో ఐటెం సాంగ్ చేసి తెలుగు ప్రేక్షకులకు సైతం సుపరిచితురాలైన బాలీవుడ్ బ్యూటీ నోరా ఫతేహి చనిపోయిందనే వార్తలు ప్రముఖంగా వచ్చాయి. కొన్ని గంటల్లోనే వార్తలు దావానంలా వ్యాప్తి చెందడంతో వెంటనే ఆమె టీం స్పందించింది. సోషల్ మీడియాలో వస్తున్న వార్తలను నమ్మవద్దు అంటూ వారు పేర్కొన్నారు. ఆ వీడియోలో ఉన్నది నోరా కాదని వారు క్లారిటీ ఇచ్చారు. ప్రస్తుతం నోరా ఫతేహీ తన పుట్టిన రోజు వేడుకలను జరుపుకుంటుంది. సోషల్ మీడియా ద్వారా తన పుట్టిన రోజుకు సంబంధించిన ఫోటోలను వీడియోలను షేర్ చేస్తూ వచ్చింది. దాంతో సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారం నిజం కాదని మరోసారి క్లారిటీ వచ్చింది. కొందరు కావాలని ఆ వీడియోను మార్ఫింగ్ చేశారని, అలాంటి పనులు చేయడం ద్వారా సెలబ్రెటీల అటెన్షన్ దక్కించుకోవచ్చు అని భావిస్తున్నారేమో. కానీ పుకార్లను వ్యాప్తి చెందించడం ద్వారా సదరు సెలబ్రెటీ ఫ్యాన్స్, సన్నిహితులు ఎంతో ఆందోళనకు గురి అవుతారనే విషయాన్ని గుర్తించాల్సిన అవసరం ఉంది కెనడాలోని టొరంటోలో పుట్టిన నోరా ఫతేహి బాలీవుడ్‌లో హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చి సక్సెస్‌లను దక్కించుకుంది. మొరాకో




సంతతికి చెందిన ఫ్యామిలీలో పుట్టిన నోరా ఫతేహి యార్క్ విశ్వవిద్యాలయంలో రాజకీయ శాస్త్రంలో అంతర్జాతీయ సంబంధాలను అభ్యసించి గ్రాడ్యుయేషన్ దక్కించుకుంది. బాలీవుడ్‌లో సినిమాలతో అలరించిన నోరా చాలా సార్లు తాను భారతీయురాలిని అనే భావన కలుగుతుందని చెప్పుకొచ్చింది. బిగ్ బాస్ 9లో పాల్గొనడం ద్వారా పాపులారిటీని సొంతం చేసుకుంది. ప్రస్తుతం కాంచన 4 సినిమాతో పాటు మరో రెండు మూడు సినిమాల్లో నటిస్తోంది. తెలుగు ప్రేక్షకులకు ఐటెం సాంగ్స్‌తో చేరువ అయిన నోరా ఫతేహీ టాలీవుడ్‌లో ముందు ముందు మరిన్ని సినిమాల్లో నటించాలని కోరుకుంటున్నట్లు చెప్పుకొచ్చింది.

## చెప్పుతో కొట్టాల్సింది.. 'దంగల్' నటికి నిర్మాత సలహా!

అయితే టాలీవుడ్ లో కాస్టింగ్ ఏజెంట్లు 'ఏదైనా చేయడానికి సిద్ధంగా ఉన్నావా?' అని పదే పదే రెచ్చగొట్టారని ఫాతిమా వ్యాఖ్యానించారు. 'దంగల్' ఫేం ఫాతిమా సనా షేక్ దక్షిణాదిన తనకు కాస్టింగ్ కౌచ్ ఎదురైందని వ్యాఖ్యానించిన సంగతి తెలిసిందే. అయితే ఆ సమయంలో నిర్మాతను చెప్పుతో కొట్టాల్సిందని తెలుగు నిర్మాత ముత్యాల రాందాస్ అన్నారు. కమిట్ మెంట్ అడిగిన నిర్మాతను నిలదీయాల్సిందని, చెప్పుతో కొట్టి, ఆ తర్వాత వేధింపుల నిరోధక కమిటీకి ఫిర్యాదు చేసి ఉండాల్సిందని రాందాస్ అన్నారు. తెలుగు సినీపరిశ్రమలో లైంగిక వేధింపుల అంశంలో బాధితుల తరపున కమిటీలు పని చేస్తున్నాయని కూడా ముత్యాల రాందాస్ తెలిపారు. ఆమిర్ ఖాన్ 'దంగల్' చిత్రంతో ఆరంగేట్రం చేసిన ఫాతిమా సనా షేక్, టాలీవుడ్‌లో కాస్టింగ్ కౌచ్ గురించి కొన్ని సంచలన వ్యాఖ్యలు చేసారు. ఫాతిమా బాలీవుడ్ బబుల్ తో మాట్లాడుతున్న ఇంటర్వ్యూ క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయింది. దక్షిణాదిన నిర్మాతలు, కాస్టింగ్ ఏజెంట్లతో తన అనుభవాలను షేర్ చేసుకుంది. తాను బాలీవుడ్ లో అడుగుపెట్టక ముందు అవకాశాల కోసం తొలిగా దక్షిణాదిన ప్రయత్నించానని, అక్కడ నటిస్తే బాలీవుడ్ లో అవకాశాలు సులువుగా వస్తాయని ఆశించానని ఫాతిమా అన్నారు. మరో మసాలా సినిమాకి సీక్వెల్! అయితే టాలీవుడ్ లో కాస్టింగ్ ఏజెంట్లు 'ఏదైనా చేయడానికి సిద్ధంగా ఉన్నావా?' అని పదే పదే రెచ్చగొట్టారని ఫాతిమా వ్యాఖ్యానించారు. నేను కష్టపడి పనిచేస్తానని, పాత్రకు అవసరమైనది చేస్తానని వారికి చెప్పానని తెలిపింది. అయినా కాస్టింగ్ ఏజెంట్ పదే పదే అదే విషయం రిపీట్ చేసాడు. నేను మూగదానిని అయిపోయాను అని ఫాతిమా అన్నారు. హైదరాబాద్ లో పెద్ద, చిన్న నిర్మాతలు కాస్టింగ్ కౌచ్ గురించి చాలా బహిరంగంగా మాట్లాడుతారని తెలిపింది.

## నివాస్ న్యూస్ సినిమా

# నేను ఇడ్లీ బ్యూటీని..మూడు పూటలైనా నో ప్రోబ్లమ్!



సంవత్సరాలుగా సినిమాలు సెట్స్ లో షూటింగ్ దశలోనే ఉన్నాయి. నిధి అగర్వాల్ కెరీర్ లో నెమ్మదిగా సాగుతోన్న సంగతి తెలిసిందే. చెప్పుకోవడానికి చేతిలో 'హరి హర వీరమల్లు', 'రాజాసాబ్' లాంటి అగ్ర హీరోల చిత్రాలున్నా? వాటి రిలీజ్ విషయానికి వచ్చే సరికే ఏం చెప్పాలో తెలియని పరిస్థితి. సంవత్సరాలుగా సినిమాలు సెట్స్ లో షూటింగ్ దశలోనే ఉన్నాయి. ఆ ప్రాజెక్ట్ లపై నిధి చాలా ఆశలు పెట్టుకుంది. వాటితో సక్సెస్ అందుకుని బిజీ భామగా మారాలని చూస్తోంది. మరి ఈ ప్రయత్నం ఎంత వరకూ సక్సెస్ అవుతుందో చూడాలి. ఏం జరుగుతుంది? రెండు సినిమాలపై అంచనాలైతే భారీగా ఉన్నాయి. సక్సెస్ అయితే నిధి కి కలిసొచ్చే అవకాశాలు ఎక్కువ గానే ఉన్నాయి. ఆ సంగతి పక్కన బెడితే తాజాగా నిధి అగర్వాల్ కి ఇడ్లీ అంటే ఎంత ఇష్టమో ఎంత ఇష్టమో బయటకు వచ్చింది. ఆహార పదార్థాల్లో ఏది ఇష్టం అంటే? అమ్మడు వెంటనే ఇడ్లీ అని సమాధానం ఇచ్చింది. ఇడ్లీ ఉదయమే కాదు..మధ్యాహ్నం లంచ్ లో ...రాత్రి డిన్నర్ లో పెట్టినా ఇష్టంగా ఆరగిస్తుందిట. ఇంట్లో ఇడ్లీ ఉంటే ఇంకే పదార్థాలు అవసరం లేదుట. మూడు పూటలు ఇడ్లీ తినేసి సంతోషంగా ఉంటానంటోంది. సాధారణంగా ఇడ్లీ అంటే చాలా మంది ఇష్టడరు. కానీ నిధి అగర్వాల్ మాత్రం అలాంటి వాళ్లకు భిన్నం అంటోంది. ఇడ్లీ ఆరోగ్యానికి మంచిందంటోంది. ఇడ్లీ ఎక్కడ చూసినా నోరూరిపోతుందిట. ఇడ్లీ తర్వాత ఫ్రెంచ్ ఫ్రైస్ వీక్ నెస్ గా చెప్పుకొచ్చింది. డైటింగ్ వల్ల వాటికి దూరంగా ఉండాల్సి వచ్చినప్పుడు చాలా బాధపడుతుందిట.